


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 10 | కర్నూలు | ఆదివారం 02 ఫిబ్రవరి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# దేశమంటే మట్టి కాదోయ్..దేశమంటే మనుషులోయ్

గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్
రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన
వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ
చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
రైతుల కోసం మరో కొత్త పథకం
కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(శ్రీచక్ర) : వేతన జీవులకు ఊరట కలిగి స్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసాని స్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2 025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. వేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు,

# బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం


### రాష్ట్రపతి ముర్మును కలిసి బడ్జెట్ ప్రతి అందచేత

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(శ్రీచక్ర) :వార్షిక బడ్జెట్ 2025-26కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టకు ముందు బడ్జెట్‌ను కేబినేట్ ఆమోదించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ అయిన కేబినేట్ బడ్జ్‌కు ఆమోదం తెలిపింది. అంతకు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు. బడ్జెట్ కాపీని రాష్ట్రపతికి ఆర్థిక మంత్రి అందించారు. అధికారులతో కలసి ఆమె స్వయంగా రాష్ట్రపతి భవన్ వెళ్లి బడ్జెట్ కాపీని అందించారు. దీంతో ఆనవాయితీగా రాష్ట్రపతి ముర్ము నిర్మలమ్మకు స్వీట్ తినిపించారు. శనివారం ఉదయం 11 గంటలకు లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు.



# వికసిత భారత్‌కు బడ్జెట్ తోడ్పాటు

### ప్రజలకు మేలు చేకూర్చేలా కేటాయింపులు
### ఉద్యోగవర్గాలకు ఊరటనిచ్చేలా ఇన్‌కమ్ ట్యాక్స్
### బడ్జెట్‌పై చంద్రబాబు హర్షం



అమరావతి,ఫిబ్రవరి1((శ్రీచక్ర) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్ ను ఆమె ప్రవేశపెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట లభించిందని అన్నారు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బ్జడెట్ పెద్దపీట వేసిందన్నారు. రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బ్జడెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు చంద్రబాబు. జాతీయ సౌభాగ్యానికి ఈ బ్జడెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బ్జడెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారాయన. మధ్యతరగతి వర్గానికి ట్యాక్స్ రిలీఫ్, ఈ బ్జడెట్‌లో వచ్చిన అదనపు ప్రయోజనం అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఈ బడ్జెట్ ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటిం చారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ మీద వరాల జల్లు కురిపించింది కేంద్ర ప్రభుత్వం. ప్రత్యేకంగా కేటాయి ంపులు చేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది కంటే రూ.400 కోట్లు అధికంగా కేటాయించిన కేంద్ర ప్రభుత్వం.. మొత్తంగా రూ.5,936 కోట్లు ఇస్తున్నట్లు పేర్కొంది. విశాఖ పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తున్నామని తెలిపింది. మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయి ంచింది. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బ్జడెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థ ల బలోపేతానికి రూ. 162 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేష న్ కి మద్దతుగా రూ. 375 కోట్లు ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజె క్టుకు రూ.240 కోట్లు, ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయింపులు జరిగాయి.


# వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్

### సమున్నత లక్ష్యం దిశగా బడ్జెట్ కేటాయింపులు
### ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపిన పవన్ కళ్యాణ్

అమరావతి,ఫిబ్రవరి1(శ్రీచక్ర) : వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్ ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహం ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. రాజకీయ అవసరాలకంటే దేశం, ప్రజలు ముఖ్యం అనే సమున్నత దృక్పథం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కనిపించిందన్నారు. రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారని గుర్తు చేశారు. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట కలిగించే అంశమన్నారు. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతి వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తాయన్నారు. పీఎం ధన్ ధాన్య యోజన పథకం ద్వారా వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు గిడ్డంగుల నిర్మాణానికి, నీటిపారుదల వ్యవస్థ ఆధునికీకరణ, రుణ సదుపాయాల ద్వారా రైతులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. కిసాన్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంచడం స్వాగతించదగ్గ అంశమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్లోనూ కొనసాగించారని వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం వల్ల రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న ఆ ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసే అవకాశం లభిస్తుందన్నారు. కేంద్రం ఇచ్చిన అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుందని వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3,295 కోట్లు కేటాయించడం ద్వారా ఎ÷-లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టమైందని తెలిపారు.

# బడ్జెట్ పోలవరానికి రూ. 12,157.53 కోట్లు

అమరావతి,ఫిబ్రవరి1(శ్రీచక్ర) ):కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపును ప్రస్తావించారు. పోలవరానికి రూ. 12,157.53 కోట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. శనివారం 2025-26 వార్షిక బడ్జెట్‌ను కేంద్ర మంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాదాపు గంట 15 నిమిషాల పాటు కొనసాగిన బడ్జెట్ ప్రసంగంలో కీలక ప్రాజెక్టులపై నిధుల కేటాయింపును వెల్లడించారు. ఇందులో భాగంగా




గతంలో ప్రకటించిన విధంగా పోలవరానికి నిధుల కేటాయింపును బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల మధ్య నుంచి వెళ్లే గోదావరి నదిపై బహుళార్థక ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు గత కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్ హోదాను కల్పించింది. . 2024లో జరిగిన ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు ఘన విజయం సాధించాయి. దీంతో కేంద్రంలోని ఎన్డీయే కూటమిలో రాష్ట్రకూటమి కీలకంగా మారింది. గత ఏడు నెలలుగా కేంద్రం రాష్ట్రానికి ఆపన్నహస్తం అందిస్తూ వస్తుంది

# దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

### 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్
### పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
### వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
### బడ్జెట్‌పై ప్రధాని మోడీ విశ్లేషణ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1((శ్రీచక్ర) : నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్ధన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఇందులో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటా యని మోడీ తెలిపారు.



## సంపాదకీయం

# ఆర్థిక వృద్ధికి తోడ్పాటు ఇచ్చే చర్యలేవీ ?

కేంద్ర బడ్జెట్ ఊరించేలా మాత్రమే ఉంది. కొందరికి వరాలు..కొందరికి నిరాశ ఎప్పటిలాగే నుంది. అలాగే ఇన్‌కమ్ ట్యాక్స్ 12 లక్షల వరకు మినహాయింపు చూపినా..స్లాబుల్లో మాత్రం మళ్లీ కొర్రీలు పెట్టారు. అంటే ఓ చేత్తో ఇవ్వడం..మరో చేత్తో లాగేసుకునే రకంగానే ఉందని అర్థం అవుతోంది. జీతాలు పెరిగినా లాభం లేని పరిస్తితి ఉంది. పిఆర్‌సిలు వేయడం ద్వారా జీతాలు పెరిగినా...ఇన్‌కమ ట్యాక్స్ విషయంలో మాత్రం పెద్దగా లబ్ది ఉంటుందా అన్నది ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం అదుపు చేసి, రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలేవీ బడ్జెట్ ప్రసంగంలో కానరాలేదు. దీనికితోడు ఆర్థిక సర్వేపైనా దిద్దుబాటు చర్యలు కానరాలేదు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటివన్నీ యధావిధిగానే ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలకుక్రెడిట్గ్యారెంటీ పెంచడం కొంత ఊతమిచ్చే విషయంగానే చూడాలి. నిజానికి దేశంలో ప్రజల కొరుగోలు శక్తి పెరగాలి. వస్తువుల ధరలు తగ్గాలి. నిత్యవసర వస్తువుల ధరలు దిగిరావాలి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గితేనే పేద, మధ్యతరగతి ప్రజలు ఏదైనా కొనగలరు. మార్కెట్లో డబ్బులు చలామణి కావాలి. అందుకు అనుగుణంగా వస్తూత్పత్తి కూడా పెరగాలి. ఆహారధాన్యాల దిగుబడులు పెరగడంతో పాటు,వాటి ఎగుముతుల కూడా ఇతోధికంగా పెరగాలి. అలాగే దేశంలో ఇప్పటికీ పప్పు దినుసులు, వంటనూనెల కొరత అధికంగా ఉంది. ఆ కొరతను అధిగమించేందుకు ఇప్పటికీ భారీ పరిమాణంలో వాటిని దిగుమతి చేసుకుంటున్నాం. అవసరాన్ని మించి తృణ ధాన్యాలు ఉత్పత్తి చేయడాన్ని నిలువరించి పప్పులు, నూనెగింజల ఉత్పత్తిని పెంచడం అవసరమన్న విషయం సర్వే తేల్చి చెప్పింది. ఒకపక్క మార్కెట్ ధరల్లో ఆటుపోట్ల నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు కావడంతో పాటు మరోపక్క సాధారణ గృహస్థులకు రక్షణ కల్పించే సమాంతర వ్యవస్థ ఒకటి ఉండాలని సూచించింది. ఇక ఎగుమతులు ఉత్తేజితం చేయాలంటే వాణిజ్య సంబంధిత వ్యయాలు తగ్గించేందుకు చర్యలు తీసు కోవాలని తేల్చి చెప్పారు. అప్పుడే భారత్ పోటీ సామర్థ్యం పెంచుకోగలుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలతో పోల్చితే అంతంతమాత్రంగానే ఉన్నదన్న విషయం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే తేల్చి చెప్పింది. మన ఆర్థిక వృద్ధిరేటు ఇప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నింటితో పోల్చితే బలంగానే ఉన్నప్పటికీ దేశీయంగాను, అంతర్జాతీయంగాను పలు సవాళ్లు ఎదుర్కొంటోంది. ప్రధానంగా డాలర్‌తో మారకం విషయంలో రూపాయి విలువ పడిపోతోతోంది. దీంతో దిగుబడులపైన తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.3 నుంచి 6.8 శాతం మధ్యన ఉండవచ్చునని అంచనా వేసినా, అందుకు తగ్గట్లుగా చర్యలు ఉండాల్సిందే. దేశంలో శ్రమశక్తిని వినియోగించుకుని వస్తూత్పత్తిని పెంచితే తప్ప ఇది సాధ్యం కాదు. 2047 నాటికి వికసిత్ భారత్ కావాలన్న లక్ష్యం నెరవేరాలంటే ఈ వృద్ధిరేటు ఏ మాత్రం సరిపోదు. ఏడాదికి సగటున ఎనిమిది శాతం వృద్ధిని సాధిస్తే తప్ప మనం ఆ లక్ష్యాన్ని చేరడం సాధ్యం కాదు. గత కొన్నేళ్లుగా ఉన్న సానుకూలతలు క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయి. అంతర్జాతీయంగా వస్తున్న ఒడిదుడుకుల కారణంగా ఆర్థిక వ్యవస్థల్లో తరచూ మందగమనం ఎదురవుతోంది. ఎగుమతుల రంగం ఎదురీదుతోంది. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం వాటా కేవలం 2 శాతం మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం లో మన ఎగుమతుల వృద్ధిరేటు 1.6 శాతానికే పరిమితం అయింది. ఈ క్రమంలో ప్రపంచంలో మన వాణిజ్య ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. చైనా వస్తూత్పత్తి రంగంలో ముందుస్థానంలో ఉంది. చైనా వస్తువులు ప్రపంచ మార్కెట్ ను శాస్తిస్తున్నాయి. దీంతో చైనా ఆర్థికంగా బలడపడానికి కారణం అవుతోంది. ఇకపోతే దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగే ఉద్దీపనలు బడ్జెట్‌లో కానరాలేదు. వేతనజీవులు, మధ్యతరగతి జీవులు సొంతింటి కల నిజం చేసుకునేలా చర్యలు లేవు. ఇలాచేసివుంటే ఆర్థికంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుంది. నిర్మాణ రంగానికి సంబంధించిన వస్తువుల ధరలు తగ్గాలి. అలాగేవాటిపై జిఎస్టీ తగ్గాలి. రియల్ రంగం పుంజుకుంటే దానితో పెనవేసుకున్న అనేక రంగాలు వృద్దిలోకి వస్తాయి. నిరుద్యోగం బాగా తగ్గుతుంది. విదేశాల నుంచి ఎదురవుతున్న సవాళ్లయితే దేశీయంగా ద్రవ్యోల్బణం పెనుభూతంగా ఉంది. గత ఏడాది రుతుపవనాల సానుకూలత కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొనుగోలుశక్తి పెరిగినప్పటికీ నగర జీవులు మాత్రం ధరల కాటుకు విలవిలలాడుతూనే ఉన్నారు. ఫలితంగా వారి కొనుగోలు శక్తి తగ్గిపోయింది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని తట్టుకోగల రీతిలో వారి వేతనాలు పెరగడంలేదు. ఈ అస్థిరతల నుంచి బయటపడి నిలకడ వృద్ధిరేటు సాధించాలంటే భిన్న రంగాల్లో సంస్కరణలు చేపట్టక తప్పదన్న విషయం ఆర్థిక సర్వే నివేదికలో తేల్చి చెప్పారు. దేశీయంగా వృద్ధికి ఊత ఉత్తేజితం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రధానంగా వాణిజ్యం, ఎగుమతులు, పారిశ్రామిక రంగాల విషయంలో నియంత్రణలు సడలించడం, సుంకాలు హేతుబద్ధం చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నది ఆర్థిక సర్వే సారాంశం.

# ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంకు మహా కుంభాభిషేకం,





ఎమ్మిగనూర్ ,(కౌతాళం) ఫిబ్రవరి, 1 (శ్రీ చక్ర):- కర్నూలు జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో మహా కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో భారీ జన సందోహం మధ్య జరిగింది. ఈ వేడుకలలో మంత్రాలయం ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. దేవాలయ అభివృద్ధికి తమ మద్దతును ప్రకటిస్తూ, భక్తులందరికీ ఈ పవిత్ర కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు.ఈ మహోత్సవం భక్తుల హృదయాలలో ఆధ్యాత్మిక చైతన్యం కలిగించిందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తమ సహాయ సహకారం నిరంతరం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర రెడ్డి వారి సతీమణి యశోద , రఘునాథ్ రెడ్డి వారి సతీమణి చంద్రిక, రామకృష్ణ రెడ్డి వారి సతీమణి భారతమ్మ, రాకేష్ రెడ్డి,చూడి ఉలిగయ్య, తనయులు నరేష్,,ఒఒఅ చైర్మన్ టిప్పుసుల్తాన్,అడివప్ప గౌడ్ ,వెంకటపతి రాజు,చిన్న,టతీ.రాజానందన్, చిరంజీవి, మహాదేవ నాయుడు, గట్టూరి ఈరన్నమరియు మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం,


**టెక్స్ టైల్ పార్క్, నేషనల్ హైవే, రైల్వే లైన్ ప్రాజెక్టులను తీసుకొస్తున్నాం,**
**వాట్సప్ పరిపాలన ద్వారా ప్రజలకు 161 సేవలు అందుబాటులో,**
**పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి.**





ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 1(శ్రీ చక్ర):- టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వైసీపీ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు ప్రజలు ఎవ్వరూ నమ్మేస్థితిలో లేరని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని స్థానిక 4వ వార్డు, 23వ వార్డులో ఆయన పర్యటించి నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరులో ఏ రోడ్డు చూసిన నా తండ్రి మాజీమంత్రి బీవీ.మోహన్ రెడ్డి గుర్తుకొస్తారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు పోతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. 4వ వార్డులో 30 ఏళ్లుగా రోడ్డు సమస్యకు పరిష్కారం చూపి కొత్త రోడ్డు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల కాళ్లల్లో ఆనందం చూడడం జరిగిందన్నారు. అలాగే టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు అయితే యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు, చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఈ పార్కు స్థలాన్ని పట్టాలిచి నాశనం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 77 ఎకరాలలో టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుకు మంజూరు చేసి తీసుకొచ్చానని పేర్కొన్నారు. అలాగే మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు అందిస్తామని, దీని ద్వారా ఎంతమంది మగ్గం వేస్తున్నారో తెలుస్తుందన్నారు.

# మౌనంగానే వ్యూహాలు రచిస్తున్న జగన్



కడప, ఫిబ్రవరి 1, పీ మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఎక్కడున్నారు. చాలా మంది రాష్ట్ర ప్రజలకు, కొందరు వైసీపీ ఫ్యాన్స్ కి సైతం జగన్ నిన్నటి వరకూ లండన్ పర్యటనలోనే ఉన్నారని తెలియదు. ఎన్నికల తరువాత జగన్ చాలా అంటే చాలా సైలెంట్ కావడమే అందుకు కారణం. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ అనుకున్నారో... లేదో వై నాట్ 175 అన్న ఆయనకు కేవలం 11 సీట్ల తీర్పు నుంచి ఇంకా కోలుకోన్నారో లేదో. ఏదో అడపా దడపా ప్రెస్ మీట్లు పెట్టడం తప్ప ఆయన ఈ 7 నెలల కూటమి పాలనపై పెద్దగా స్పందించిందేమీ లేదు. జగన్ అసమర్థతనో, ఆయన వైఫల్యాలు అంటూ ప్రశ్నించడం కాదు. ప్రజాసామ్యంలో ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించడం, హామీల అమలుపై పోరాటం చేసేందుకు ఓ బలమైన ప్రతిపక్షం కావాల్సిన అవసరం ఉందని దానర్థం. ఈ ఆరేడు నెలల కాలంలో వైసీపీ అధినేత జగన్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. అత్యంత ఆప్తులు అనుకున్న వాళ్లంతా ఒక్కొక్కరుగా పార్టీకి దూరం అయిపోతున్నారు. కొందరు పదవీ కాంక్షతో టీడీపీ, జనసేనల్లో చేరితే.. మరికొందరు కూటమి ప్రభుత్వంలో చేరి సైలెంట్ అయిపోయారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాటల దాడి చేసిన గుడివాడ కొడాలి నాని శీతాకాల సుప్తావస్థలో ఉన్నారా అనిపిస్తుంది. మరోవైపు మాజీ మంత్రి పేర్ని నాని పీడీఎస్ బియ్యం స్కామ్ లో లాక్ అయిపోయారు. మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, ఆర్కే రోజా మాట్లాడితే భారీ ట్రోలింగ్ ను ఎదుర్కోవాల్సి వస్తోంది. అన్నింటికంటే పెద్ద షాక్ ఈ వారం తగిలింది. పార్టీలో నెంబర్ 2 గా ఉన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీనే కాదు రాజకీయాలనే వదిలేశారు. పార్టీలో ఉన్న ఒక్క సీనియర్, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మాత్రం తన అనుభవంతో మండలిలో ఏదో విధంగా వైసీపీ బండిని లాక్కొస్తున్నారు. ప్రతిపక్షం హోదా ఇవ్వలేదు కాబట్టి అసెంబ్లీలో వైసీపీ ప్రాతినిధ్యం ఏమాత్రం కనిపించడం లేదు.పరిస్థితి ఇలా ఉంటే... సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చేస్తాం అన్నవన్నీ చేసేస్తాం అని చెప్పే పరిస్థితులు లేవు. రీసెంట్ ఎగ్జాంపుల్స్ రెండు పరిశీలిస్తే.. దావోస్ సదస్సు లో పెట్టుబడులే లేకుండా ఉత్తి చేతులతో సీఎం చంద్రబాబు , ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తిరిగొచ్చినా ఇదేంటని ప్రశ్నించే నాథుడే లేదు వైసీపీలో. జగన్ లండన్ లో ఫ్యామిలితో టైమ్ స్పెండ్ చేస్తుంటే... మాట్లాడటానికి నోరెత్తిన గుడివాడ అమర్నాథ్ ని దావోస్‌లో -5 డిగ్రీలంటూ కూటమి నాయకులు ఆడేసుకున్నారు. ఇక నగరి ఆర్కే రోజా సంగతి సరేసరి. ఆవిడ చిత్రంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు వెళ్లలేదు దావోస్ కి అని క్వశ్చన్ చేశారు. రూరల్ డెవలప్మెంట్, అటవీ శాఖ మంత్రి దావోస్ కి వెళ్లి పెట్టుబడులు తీసుకురావాలంట. ఇట్స్ ఓకే. రెండో ఉదాహరణ చంద్రబాబు మూడునాలుగు రోజుల క్రితం సైలెంట్ గా ఓ ప్రెస్ మీట్ పెట్టారు. నీతి ఆయోగ్ ఫిస్కల్ హెల్త్ రిపోర్ట్ ఇచ్చింది. అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాల హెల్త్ ఎంత బాగుంది ర్యాకింగ్ చేస్తే 18 రాష్ట్రాలు ఉంటే అందులో ఏపీ ఏకంగా 17వస్థానంలో ఉంది. మన కంటే మంచి పొజిషన్ లో బీహార్ కూడా ఉంది. మన పరిస్థితే దారుణం గతే ఐదేళ్ల కాలంలో వైసీపీ చేసిన విధ్వంసానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు చంద్రబాబు. పనిలో పనిగా మేం ఇస్తామన్న ప్రభుత్వ పథకాలు అమలు చేయటానికి వీలు లేనంత స్థాయిలో ఈ అప్పుల భారం మీద పడింది కాబట్టి పథకాల అమలు సాధ్యపడటం లేదు అన్నారు. చంద్రబాబు ఆ డైలాగ్ వేసింది సూపర్ సిక్స్ అమలు చేయటం మా వల్ల కాదు అనా...ప్రస్తుతానికి కాదు అనా...క్వశ్చన్ చేసే నాథుడే లేదు వైసీపీలో. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఫర్ఫెక్ట్‌గా రన్ అవ్వాలంటే బలమైన ప్రతిపక్షాలు ఉండాలి. మాకు అసెంబ్లీలో అపోజిషన్ రోల్ ఇవ్వండో అని 11 సీట్లతోనే హోదా పేచీ పెట్టిన జగన్...అసెంబ్లీకి వెళ్లటం వ ఇన్ ఫాక్ట్ అర్థం కావటం లేదు. జగన్ గ్రాఫ్ చూస్తే రాష్ట్ర విభజన పూర్తై ఇక్కడ పాలన ప్రారంభించే టైమ్ కి ఆయన పార్టీ కి అంతకు ముందు ఉన్న చరిత్ర కేవలం ఇద్దరు. వాళ్లమ్మ పులివెందుల ఎమ్మెల్యే, ఆయన కడప ఎంపీ అంతే. అక్కడ నుంచి మొదలైన వైసీపీ ప్రస్థానం.. 2014లో కీలక ప్రతిపక్ష పాత్ర పోషించి 2019 వచ్చేసరికి 151 సీట్లు గెల్చుకుని చరిత్ర సృష్టించే స్థాయికి ఎదిగింది.

# కర్నూలు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నా, రాష్ట్ర మంత్రి టి.జి భరత్..శివ స్వాములకు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి





కర్నూలు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర): కర్నూలు నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కష్టపడుతున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ లో శ్రీశైలం శివదీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో శివదీక్ష స్వాములకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని మంత్రి టి.జి భరత్ ప్రారంభించారు. శివ స్వాములకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఎంతో నిష్టతో దీక్ష స్వీకరించిన శివ స్వాములు దీక్ష అనంతరం కూడా అదే నిష్టను కొనసాగించాలని సూచించారు. అన్నదానం కార్యక్రమంలో తమ టిజివి సంస్థల తరుపున భాగమవ్వడం అదృష్టంగా భావిస్తానన్నారు. 25 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు.

## పాత పద్ధతి డిజైన్లు కాకుండా కొత్త డిజైన్లు కొరకు కార్మికులకు శిక్షణ కల్పిస్తామని స్పష్టం చేశారు

జి ప్లస్ త్రీ గృహాల దగ్గర తాత్కాలికంగా కార్మికులకు మగ్గం నేసేందుకు చేనేతశాల 1 ఎకరాలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు అన్ని అమలు చేసి తీరుతామని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అతి త్వరలోనే తల్లికి వందనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వైసిపి నాయకులు చేస్తున్న ఆరోపణలు ప్రజలు ఎవ్వరు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అలాగే కర్నూలు వయా మంత్రాలయం మీదుగా ఎమ్మిగనూరుకు రైల్వే లైన్ అప్రూవల్ కు తొలి అడుగు పడిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ద్వారా కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. మరో పక్క ఎమ్మిగనూరు - కర్నూల్ నేషనల్ హైవేగా ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా పరిశ్రమ, రైలు, నేషనల్ రోడ్డు వస్తుందన్నారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన వాట్సప్ పరిపాలన ద్వారా ప్రజలందరికీ 161 సేవలు వారి చేతిలోనే ఉంటాయని, సాంకేతిక పరిజ్ఞానంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆలోచనతో వాట్సప్ పరిపాలన తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ గంగిరెడ్డి, టీడీపి కౌన్సిలర్లు, వార్డు ఇన్ చార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో అయోధ్య కిటకిట

అయోధ్య , ఫిబ్రవరి 1, ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతోన్న మహాకుంభమేళా జనజాతరను తలపిస్తోంది. ఇప్పటి వరకూ దాదాపు 28 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించగా... ఒక్క మౌని అమావాస్య రోజే సుమారు 8 కోట్ల మంది వచ్చినట్టు ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళాకు వచ్చినవారు అక్కడ పుణ్య స్నానాల అనంతరం అయోధ్యకు బారులు తీరుతున్నారు. దీంతో అయోధ్య వీధులు భక్తులతో కిటికిటలాడుతున్నాయి. జై శ్రీరామ స్మరణలతో అయోధ్య నగరం మారుమోగుతోంది. ఈ నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ సర్కారు అప్రమత్తమైంది. రద్దీ నియంత్రణకు కేంద్ర బలగాలను రంగంలోకి దింపింది. కేవలం నాలుగు రోజుల్లోనే బాల రాముడిని దర్శనాలకు 65 లక్షల మంది అయోధ్య నగరంలోకి ప్రవేశించినట్లు ప్రభుత్వం వెల్లడించిందిఉదయం 4 గంటల నుంచి సరయూ నదిలో స్నానాలు ఆచరించి.. హనుమాన్ గర్హి ఆలయాన్ని దర్శించుకున్న తర్వాత బాలక్ రామ్ దర్శనాలకు వెళ్తున్నారు. రామ్‌పథ్, భక్తిపథ్‌లు జనసంద్రంలా మారిపోతున్నాయి. అర్ధరాత్రి వరకూ భారీ క్యూలైన్ సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దర్శన సమయాలను అధికారులు పెంచారు. రోజులో 18 గంటల పాటు దర్శనాలకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ప్రతిరోజు రామాలయం, హనుమాన్ గర్హిని దర్శించే సుమారు 3 లక్షల మంది భక్తులకు వసతి కల్పిస్తుంది. భక్తుల రద్దీ నేపథ్యంలో స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్న సీఎం యోగి ఆదిత్యనాథ్... వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులకు సూచనలు చేస్తున్నారు.ఆలయ ప్రాంగణంలో మెడికల్ క్యాంపులను ఏర్పాటుచేశారు. అధికారులు, పోలీసులతో పాటు రామమందిర ట్రస్ట్ వాలంటీర్లు నిరంతరాయంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నారు.

# జిల్లాలోని 2,39,332 పింఛనుదార్లకు రూ.102.89 కోట్ల రూపాయల పంపిణీ

## లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు,ఫిబ్రవరి 01 (శ్రీచక్ర): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఫిబ్రవరి మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 39 వేల 332 మంది పెన్షన్‌లబ్ధిదారులకురూ.102.89 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం ఉదయం దేవనకొండ మండలం కరివేముల గ్రామ సచివాలయ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద కిడ్నీ వ్యాధిగ్రస్తులైన గుట్టం కిరణ్, గిరిధర్, వైకల్యం పెన్షన్ రాజగోపాల్, వృద్ధాప్య పెన్షన్ రంగన్న, వితంతువు పెన్షన్ జయమ్మ ల ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ పెన్షన్ మొత్తాన్ని అందజేశా రు. ఈ సందర్భంగా కలెక్టర్ కిడ్నీ వ్యాధి గ్రస్తులైన గుట్టం కిరణ్, గిరిధర్‌లకు న్షన్ అందచేస్తూ వారి బాగోగులు తెలుసుకున్నారు.. ట్రీట్మెంట్ ఎక్కడచేయించుకుంటున్నారు?వారంలోఎన్నిసార్లు చేయించుకుంటు న్నారు? ఆరోగ్యశ్రీ కింద చేయించుకుంటున్నారా? అని కిరణ్, గిరిధర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.. గౌరీ గోపాల్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకుంటున్నామని, వారంలో మూడు లేదా నాలుగు సార్లు ట్రీట్మెంట్ చేయించుకునేందుకు వెళ్తామని, ఆరోగ్యశ్రీ కింద డయాలసిస్ చేస్తున్నారని కలెక్టర్ కు కిడ్నీ వ్యాధి గ్రస్తులైన గుట్టం కిరణ్, గిరిధర్ లు వివరించారు..అలాగే వైకల్యం పెన్షన్ రాజగోపాల్, వితంతువు పెన్షన్ జయమ్మ లకు పెన్షన్ అందచేస్తూ పెన్షన్ ప్రతినెల ఒకటో తారీకుకి సమయానికి పెన్షన్ అందిస్తున్నారా?అని కలెక్టర్ ఆరా తీశారు.అనంతరం కరివేముల గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు తో మాట్లాడుతూ వ్యవసాయం గురించి ఆరా తీశారు..ఇక్కడ ప్రధానంగా ఏ పంటలు పండిస్తారు, సమస్యలు ఏమి ఉన్నాయని కలెక్టర్ సర్పంచ్ ని అడిగి తెలుసుకున్నారు. సచివాలయ భవన నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని, గ్రామానికి లక్ష లీటర్ల సామర్థ్యం తో కూడిన ఓవర్ హెడ్ ట్యాంక్ కావాలని, గ్రామంలో కొత్త కాలనీలు ఉన్నాయని,వాటికి సిసి రోడ్లు కావాలని సర్పంచ్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, డిఆర్డిఏ పిడి శివ నాగలీల తదితరులు పాల్గొన్నారు..


# "వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు నేతల ప్రమాణ స్వీకారం



కర్నూలు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి మరియు నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కర్నూలు శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ నందు కర్నూలు జిల్లా పార్టీ కమిటీ వివిధ హోదాల్లో నియమితులైన రీజినల్-కో- ఆర్డినేటర్ డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి సమక్షంలో ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మేయర్ బి. వై రామయ్య గారు, నియోజకవర్గ ఇన్చార్జిలు సాయి ప్రసాద్ రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, కంగాటి శ్రీదేవి, ఆదిములపు సతీష్, మాజీ కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, తెర్నకల్ సురేందర్ రెడ్డి, కంగాటి ప్రదీప్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో 97.19% శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

కర్నూలు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర): కర్నూలు నగర వ్యాప్తంగా శనివారం 97.19 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అధికార యంత్రాంగం పంపిణీ చేసింది. అరోరా నగర్‌లో నగరపాలక కార్యాలయ మేనేజర్ ఎన్.చిన్నరాముడు పంపిణీలో పాల్గొని, లబ్ధిదారులకు నగదు అందించారు. నగరంలో 137 సచివాలయాల పరిధిలో 35,421 మంది లబ్ధిదారులు ఉండగా, శనివారం సాయంత్రం 6.10 గంటలకు 34,423 మంది లబ్ధిదారులకు పింఛన్ల నగదును సచివాలయ సిబ్బంది అందించారు. కాగా శనివారం సాయంత్రానికి 97.19% శాతం పింఛన్ల పంపిణీ పూర్తవ్వగా, కొందరు లబ్ధిదారులు అందుబాటు లేరు.



# కర్నూలును క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దుతాం

× డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీని సందర్శించిన ఎంపీ బస్తిపాటి, శాప్ ఛైర్మన్ రవినాయుడు
× డీఎస్ఏ నిర్వహణ పట్ల శాప్ ఛైర్మన్ అసంతృప్తి
డీఎస్డీఓ పని తీరుపై ఆగ్రహం - పనితీరు మార్చుకోవాలని హెచ్చరిక
కర్నూలులో అత్యుత్తమ క్రీడావసతులు - శాప్ ఛైర్మన్ రవినాయుడు








కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 1 (శ్రీ చక్ర ) : వెనుకబడిన కర్నూలు జిల్లాలో మెరుగైన క్రీడా వసతులు ఏర్పాటు చేయడంతో పాటు కర్నూలు జిల్లాను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దుతామని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడులు పేర్కొన్నారు. శనివారం కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఔట్ డోర్ స్టేడియంను శాప్ ఛైర్మన్ రవినాయుడు శనివారం సందర్శించారు. తొలుత డీఎస్ఏ ముఖద్వారం వద్ద ఉన్న హాకీ మాంత్రికుడు పద్మశ్రీ మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అవుట్ డోర్ స్టేడియంతో పాటు జిమ్నాస్టిక్స్ ట్రైనింగ్ హాలును వారు పరిశీలించారు. డీఎస్ఏలో విధుల నిర్వహణ, అభివృద్ధి పనుల పురోగతి, పారిశుద్ధ్య నిర్వహణ, క్రీడా వసతుల కల్పనపై డీఎస్ఏ అధికారులతో శాప్ ఛైర్మన్ ఆరా తీశారు. అస్తవ్యస్థంగా ఉన్న డీఎస్ఏ నిర్వహణ పట్ల శాప్ ఛైర్మన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇండోర్ స్టేడియంలో టాయిలెట్ల నిర్వహణ అధ్వానంగా ఉందని, పారిశుద్ధ్య నిర్వహణ పడకేసిందని అసహనం వ్యక్తం చేశారు. అలసత్వంగా వ్యవహరిస్తున్న కర్నూలు డీఎస్డీవో బి.భూపతిరావు, డీఎస్ఏ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం డీఎస్ఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తొలుత ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడారు. గత ఐదేళ్లలో క్రీడా రంగం పూర్తిగా నిర్వీర్యమైందని దాన్ని పట్టించుకోకపోవడంతో క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వెనుకబడిన కర్నూలు జిల్లాలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేసి క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా కర్నూలు డీఎస్ఏ స్టేడియం అభివృద్ధికి శాప్ సహకరించాలని, కర్నూలులో క్రీడాభివృద్ధికి ఎంపీగా తన శాయశక్తుల కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి తీసుకురావాల్సిన క్రీడా నిధులను సమకూర్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ కర్నూలులో అత్యుత్తమ క్రీడా వసతులను ఏర్పాటు చేసి కర్నూలు స్టేడియాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ క్రీడా పోటీలు జరిగినా అక్కడ ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి క్రీడాకారులు ఉంటారని కానీ ఇంత పేరుగాంచిన కర్నూలులో క్రీడాకారులకు సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కర్నూలులో క్రీడల అభివృద్ధిపై మంత్రి టీజీ భరత్, ఎంపీ నాగరాజు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, వారిరువురి సహకారంతో ఆదర్శవంతంగా కర్నూలు స్టేడియాన్ని అభివృద్ధి చేస్తామని శాప్ ఛైర్మన్ హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లాలో స్టేడియంల నిర్మాణాలకు జోహారపురం, వాటర్‌ఫాల్స్ వద్ద రెండు స్థలాలను గుర్తించామని, వాటికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేసి త్వరలోనే ఎంపీ, మంత్రుల సాయంతో అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ అత్యుత్తమ క్రీడా వసతులతో కేవీకేలు, మల్టీ పర్పస్ స్టేడియాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ.119 కోట్లు దుర్వినియోగం చేయడం శోచనీయం అన్నారు. క్రీడాకారుల భవిష్యత్తే ప్రభుత్వానికి ముఖ్యమని, కర్నూలు క్రీడాకారులకు మెరుగైన క్రీడాసదుపాయాలు కల్పించడమే లక్ష్యమన్నారు. కర్నూలు డీఎస్ఏ అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికలతో డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నామన్నారు.

# కర్నూలు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన...విక్రాంత్ పాటిల్



× శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటాం
× ప్రజలకు సేవలందించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం
× ఎక్కడైనా సమస్యలుంటే సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటాం

కర్నూలు, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా ఇంతకుమునుపు కర్నూల్ జిల్లా ఎస్పీగా పనిచేసిన జి. బిందు మాధవ్ కాకినాడ జిల్లా ఎస్పీ బదిలీ కావడంతో ఆ స్థానంలో విక్రాంత్ పాటిల్ కర్నూల్ జిల్లా నూతన ఎస్పీగా జల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మొదటగా ఏఆర్ సిబ్బందిచే గౌరవవందనం స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ పాటిల్ కి పూరోహితులు ఆశీస్సులు అందజేశారు. అనంతరం డిపిఓలోని వ్యాస్ ఆడిటోరియంలో మిడియాతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. శనివారం కర్నూలు జిల్లా ఎస్పీగా భాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుకి, రాష్ట్ర డిజిపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కర్నూలు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడతామన్నారు. మహిళలు, చిన్న పిల్లల పట్ల జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఇటీవల కాలంలో జరుగుతున్న సైబర్ నేరాల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాలు చేధించడం, కట్టడితో పాటు , సైబర్ నేరాల నివారణకు అవగాహన చర్యలు తీసుకుంటామన్నారు. డిజిటల్ అరెస్టు, ఆధార్ కార్డు నెంబర్ తో మోసాలు , క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామనే సైబర్ మోసాల పట్ల ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తామన్నారు. కళాశాల , పాఠశాలల అధ్యాపకులు, మహిళ పోలీసులు, మీడియా ద్వారా సైబర్ మోసాల విడియో క్లిప్పింగ్స్ తో ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. పోక్సో చట్టం గురించి విద్యార్థులకు తెలియజేస్తామన్నారు. ప్రజలకు సేవలందించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాలతో నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి గ్రామంలో, పట్టణంలో సిఎస్ ఆర్ నిధులతో సిసి కెమెరాల నిఘాను పెంచుతామన్నారు. ఏ చిన్న పాటి సంఘటన జరిగిన కేసులు ఛేదించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా పని చేస్తాయన్నారు. నేరాల నివారణ లో జిల్లా పోలీసుశాఖ కు జిల్లా ప్రజలు మరియు మీడియా వారు తమ వంతు సహాకారం అందించాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ గారు సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేసి దిశా నిర్ధేశం చేశారు. నేరాల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. విక్రాంత్ పాటిల్ గురించ విక్రాంత్ పాటిల్ 2012 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. తమిళనాడు రాష్ట్రం కేడర్ కు ఎంపికైన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ అయ్యారు. 2016 లో తుళ్లూరులో ఎఎస్పీ గా, 2017లో పార్వతీపురం ఓఎస్డీగా పనిచేసి ఎస్పీగా పదోన్నతి పొందారు. 2018లో చిత్తూరు జిల్లా ఎస్పీగా , ఆ తర్వాత 2019 లో విశాఖపట్నం డీసీపీగా , గుంతకల్లు రైల్వే ఎస్పీగా, విజయవాడ డీసీపీగా, 2021 లో విజయనగరం 5 వ ఎపిఎస్పీ బెటాలియన్, 2023లో పార్వతీపురం మన్యం ఎస్పీగా పనిచేశారు. 2024 లో ఎపిఎస్పీ 3 వ బెటాలియన్ కాకినాడ కమాండెంట్ గా , ఆ తర్వాత కాకినాడ జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం బదిలీపై కర్నూలు జిల్లాకు వచ్చారు. సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిస్పీలు , సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ సిబ్బంది నూతన జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థులకు పదో తరగతి కీలకం

[redacted]

కర్నూలు, ఫిబ్రవరి 01 (శ్రీచక్ర): విద్యార్థులకు పదో తరగతి కీలకమని, ప్రతి ఒక్క విద్యార్థి 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా 10 వ తరగతి విద్యార్థులకు సూచించారు. శనివారం పత్తికొండ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలల ను ఎమ్మెల్సీ బీటీ నాయుడు,పత్తికొండ ఎంఎల్ఏ కెఈ శ్యామ్ బాబు తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ పదవ తరగతి వవిద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ తెలిపారు.. సైన్స్, గణితం సబ్జెక్ట్ లలో సిలబస్ ఎంతవరకు పూర్తి చేశారని కలెక్టర్ అక్కడే ఉన్న సైన్స్, గణితం టీచర్లను అడిగి తెలుసుకున్నారు ... వర్చువల్ క్లాస్ లు ఏ విధంగా జరుగుతున్నాయి, సబ్జెక్ట్ అర్థం అవుతుందా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు... ఉపాధ్యాయులు చెప్పే సబ్జెక్ట్ లలో ఏమైనా అర్థం అవ్వకపోయినా, లేదంటే క్లాసులు మిస్సయనా క్లాస్ రూమ్ లో ఉన్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ లలో, యూ ట్యూబ్ లో చూసి సబ్జెక్ట్ ను అర్థం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు...కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వంట గదిలో గ్యాస్ వినియోగించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. బియ్యాన్ని పరిశీలించారు. వంటగది, టాయిలెట్స్ మెయింటెనెన్స్ ను చూసి కలెక్టర్ సంతృప్తి





వ్యక్తం చేశారు... అదే విధంగా మంజూరైన కస్తూర్బా జూనియర్ కళాశాల కోసం స్థలాన్ని పరిశీలించాలని కలెక్టర్ పత్తికొండ ఆర్డీఓను ఆదేశించారు. పత్తికొండ ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఎవరైతే 90 శాతం మార్కులు సాధిస్తారో వారికి ఉచితంగా ల్యాప్ టాప్ లు అందచేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు...×ఇంటర్మీడియట్ పరీక్షలకు సంసిద్దులు కావాలిడా.బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు త్వరలో జరగనున్నాయని, పూర్తి స్థాయిలో ప్రిపేర్ కావాలని సూచించారు.. విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదివి ఫస్ట్ క్లాస్ లో పాస్ కావాలన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న వారిని స్ఫూర్తిగా తీసుకొని, మీరు కూడా అదే విధంగా జీవితంలో పైకి రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.. డా.బి.ఆర్.అంబేద్కర్ కళాశాలలో ఎక్కువ ఓపెన్ స్పేస్ ఉందని, ఆ స్థలాన్ని మల్టీపర్పస్ గా వినియోగించుకోవడంతో పాటు బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ కళాశాల ప్రిన్సిపల్ ను ఆదేశించారు..అనంతరం కళాశాల వంట గదిని పరిశీలించి, విద్యార్థుల కోసం వండిన వంటకాలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్తికొండ శాసనసభ్యులు కెఈ.శ్యామ్ బాబు మాట్లాడుతూ త్వరలోనే ఇంటర్ పరీక్షలు రానున్నాయని ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలన్నారు. అదే విధంగా క్రీడల పట్ల కూడా యువత ఆసక్తి పెంచుకొని వాలీబాల్, చెస్, కోకో క్రీడలు ఆడడం వల్లా మానసికంగా, శారీరకంగా ఉత్సాహంగా ఉంటారన్నారు. జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ షబానా, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సుబ్బలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నవుడూరు గ్రామంలో శ్రీవద్దల వెంకమ్మ ఆలయ శంకుస్థాపన

### అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి .. పీఏసి చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి.





వీరవాసరం ఫిబ్రవరి 1 (శ్రీ చక్ర ) వీరవాసరం మండలం నవుడూరు గ్రామం మృత్యుంజయనగర్ లో రజకుల చెరువు వద్ద శ్రీవద్దల వెంకమ్మ ఆలయ శంకుస్థాపన ఉదయం 4.59 నిమిషాలకు కడలి రంగ రాధాబాయి, మృత్యంజయుడు దంపతులచే శంకుస్థాపన పూజ కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అమ్మవారు కరుణ కటాక్షం కలిగి ఆనందంగా జీవించాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరావు, ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, వీరవల్లి చంద్రశేఖర్, రంగ రాధాబాయి మృత్యంజయుడు, సంబలదీవి కనకం, చెల్లబోయిన నాగరాజు, నవుడూరు సుబ్బయ్య, కాలనీ వాసులు కడలి రామకృష్ణ, ముదునూరి రామబద్రరాజు, మండ్లి వెంకటేశ్వర రావు విగ్నేశ్వరుడు, కోడి రాజేంద్ర, జుత్తుగ శ్రీను, రాయి తేజ, పత్తులవీరస్వామి, కడలి వాసు, గూడూరి బాబి, చెల్లబోయిన గణేష్, డి సురేందర్,చిన్నయ్య, శివ, కడలి ప్రసాద్, ఏం సాయి, చెల్లబోయిన గణేష్, పత్తుల శివకుమార్, యేసు, మైగాపుల నాగభూషణం, బోల్లెంపల్లి ప్రసాదు, కోడి సతీష్, యాల్లబండి పుల్లయ్య, కవురు వెంకటేశ్వరరావు, మైగాపుల త్రిమూర్తులు పాల్గొన్నారు


## ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పి విజయ్ కుమార్ కు డాక్టరేట్!



భీమవరం ఫిబ్రవరి1:శ్రీచక్రభీమవరంఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఇంగ్లీష్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న పి విజయ్ కుమార్ కు కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నుండి పీహెచ్డీ ప్రధానంజరిగిందనికళాశాలప్రిన్సిపల్డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు చెప్పారు. ఈ సందర్భంగా యాజమాన్యం తరపున కళాశాల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ డాక్టర్ విజయ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. డాక్టర్ పి విజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ కె.వి దివ్య పర్యవేక్షణలో "ద రోల్ ఆఫ్ స్పీకింగ్ స్కిల్స్ ఇన్ ఎంపవరింగ్ కమ్యూనికేషన్ యమాంగ్ ఎమర్జింగ్ ఇంజనీర్స్" అనే అంశంపై తాను చేసిన పరిశోధనకుగాను కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ పీహెచ్డీ ప్రధానం చేసింది అన్నారు. పరిశోధనలో తనకి అన్ని విధాలుగా సహకరించినయాజమాన్యంకుఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తన పరిశోధనలు ప్రధానంగా ఉభయగోదావరి జిల్లాల్లో ఎంపిక చేసిన కొన్ని ఇంజనీరింగ్ కళాశాలల్లో అధ్యయనం చేసినట్లు చెప్పారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎన్ లక్ష్మీ మాట్లాడుతూ మంచి అంశాలపై పరిశోధన చేసిన విజయ్ కుమార్ ను అభినందించారు.

## సహాయ పౌర సంబంధాల అధికారిగా కె టి ఎం కె ఎన్ సత్యనారాయణ రాజు బాధ్యతలు స్వీకరణ

భీమవరం పేపర్ 1 శ్రీచక్ర పశ్చిమగోదావరి జిల్లా భీమవరం డిపిఆర్ఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కె టి ఎం కె ఎన్ సత్యనారాయణ రాజుకు ఏపీఆర్ఓగా (సహాయ పౌర సంబంధాల అధికారి) పదోన్నతి కల్పిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ విజయవాడ ప్రాంతీయ సంయుక్త సంచాలకులుఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం సమాచార శాఖ కార్యాలయంలో శనివారం ఉదయం సత్యనారాయణ రాజు ఏపీఆర్ఓగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, పబ్లిసిటీ అసిస్టెంట్ సిహెచ్ శ్రీనివాస్ నెహ్రూ, టైపిస్ట్ కె.జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ పి.రవితేజ, రికార్డ్ అసిస్టెంట్ డి.సోమరాజు, ఫోటోగ్రాఫర్ పి వై రత్నాకర్, సిబ్బంది పి.వీరభద్రం, జె.రాజేష్ బాబు, రెడ్డి వైశాలి, అభినందనలు తెలిపారు.



## ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని న్యాయమూర్తులతో జ్యుడిషల్ సమావేశం






ఏలూరు/ఫిబ్రవరి 1: శ్రీ చక్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి మరియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ సురేష్ రెడ్డి శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని న్యాయమూర్తులతో ఏలూరు జిల్లా కోర్టు ప్రాంగణము నందు జ్యూడిషల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ శ్రీసురేష్ రెడ్డి మాట్లాడుతూ న్యాయమూర్తులు కేసులను త్వరితగతిన విచారించి తీర్పులు వెలువరించాలని ,ఈ క్రమంలో తీర్పులలో నాణ్యత లోపించకూడదని అలాగే గౌరవ సుప్రీంకోర్టు వారు సివిల్ కేసులు మరియు విచారణలో ఉన్న ఖైదీల కేసులను త్వరితగతిన తీర్పులను వెలువరించడానికి ప్రయత్నించాల్సిందిగా సూచించారని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్.ఎ.సి) ఎం. సునీల్ కుమార్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని కోర్టులలో ఉన్న పెండింగ్ కేసులు వివరాలు, భవన సముదాయాల పరిస్థితులపైన వివరించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ఇతర జిల్లా న్యాయమూర్తులు, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు పాల్గొన్నారు.

## నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి లాంటి వారిని ఆదర్శవంతంగా తీసుకోవాలి : గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్





కోట ఫిబ్రవరి 1 (శ్రీచక్ర): స్వర్గీయ నల్లపరెడ్డి. గోపాల్ రెడ్డి లాంటి వారిని ప్రతి రాజకీయ నాయకుడు ఆదర్శవంతంగా తీసుకుని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాజకీయాలు చేయాలని గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని స్వర్గీయ నల్లపరెడ్డి.గోపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కోట మండలంలో ఉన్న నల్లపరెడ్డి.గోపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కోట మండలంలో నల్లపరెడ్డి.గోపాల్ రెడ్డి చేసిన సేవలు ను గూర్చి ప్రతి ఒక్కరు చెప్పడం తమ దృష్టికి వచ్చిందన్నారు.అలాంటి మహనీయులు నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి ని ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు. అంతేకాకుండా నల్లపరెడ్డి.గోపాల్ రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించడం సంతోషదాయకంగా ఉందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న నల్లపరెడ్డి కుటుంబీకులు కూడా అలాంటి మంచి పేరు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కోట ఆర్టీసీ బస్టాండ్ నుండి కోట క్రాస్ రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను కూడా ప్రారంభిస్తున్నామన్నారు.సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన వేగవంతం చేయాలని మాజీ ఎన్ డి సి సి చైర్మన్ నల్లపురెడ్డి.జగన్మోహన్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్. జలీల్ అహ్మద్ తమ దృష్టికి తీసుకు వచ్చారని గుర్తు చేశారు.అనంతరం గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ఇంటికి చేరుకుని జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన తేనీటి విందును స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎన్డీసీసీ చైర్మన్ నల్లపురెడ్డి.జగన్మోహన్ రెడ్డి,మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్,పలగాటి.భాస్కర్ రెడ్డి, చిల్లకూరు. దశరథ రామిరెడ్డి,మిాజూరు. మల్లికార్జునరావు,కార్తికేయ మినరల్స్ అధినేత రాయపు.సుబ్రహ్మణ్యం,పాదర్తి కోటా రెడ్డి,కోట మండల పార్టీ ఉపాధ్యక్షులు మద్రి.అనీల్,వాకా విజయభాస్కర్ రెడ్డి,నెల్లూరు .మోహన్ రెడ్డి,కోకర్ల మధు యాదవ్,కొనిశెట్టి రమేష్ పల్లెమల్లు. వెంకట కృష్ణారెడ్డి,పల్లెమల్లు.రఘునాథ్ రెడ్డి,తీగల సురేష్ బాబు,షేక్ మస్తాన్ భాష,దామరపు బాబు,తదితర టిడిపి నాయకులు నల్లపరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## దుర్గ గుడిలో వస్తువులు భద్రత పేరుతో దోచుకుంటున్నారు....!

**ఆలయ డిప్యూటీ కమిషనర్ రత్నరాజుకి ఫిర్యాదు**

**కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపరెడ్డి.**

**ఒక బ్యాగ్ కి 20 రూపాయలు అనధికార వసూలు రశీదు ఇవ్వరు**

**వసూళ్ళపై ప్రత్యేకమైన బోర్డులూ లేవు.**






కాజులూరు, ఫిబ్రవరి 1( శ్రీచక్ర).విజయవాడ కనకదుర్గమ్మ టెంపుల్ దగ్గరభక్తులకు చెందిన బ్యాగులు ,చెప్పులు, సెల్ ఫోన్ తదితర వస్తువులు భద్రపరచు కౌంటర్లు వద్ద భక్తుల వద్ద పొంతనలేని వసూలు చేయడంపై గమనించిన కాజులూరు మండలం జనసేన యువత అధ్యక్షులు కూనపరెడ్డి శివకృష్ణ స్పందించి ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎం రత్న రాజుకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆలయ డిప్యూటీ కమిషనర్ రత్న రాజు స్పందించి శివకృష్ణ ఫిర్యాదును పరిగణంలో తీసుకుని తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శివకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత అధ్యక్షుడు శివకృష్ణ మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి విజయవాడ కనకదుర్గమ్మ తల్లి ఆలయానికి నిత్యం వేలాదిమంది భక్తులు వస్తూ ఉంటారని అలాంటి భక్తులకు సంబంధించిన వస్తువులు భద్రపరిచే నెపంతో అనాధికార వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నారు .ఒక్క బ్యాగ్ కి ,5 రూపాయలు చెప్పులకు 2 రూపాయలు తీసుకోవావాల్సిఉండగా ఒక్క బ్యాగ్ కి 20 రూపాయలు,చెప్పులు 5 రూపాయి వసూలు చేయడం జరుగుతుందన్నారు.వీటికి రశీదులు ఇవ్వడం లేదని , సెల్ ఫోన్ కు మాత్రం 5 రూపాయలు వసూలు చేసి రశీదు ఇస్తున్నారని చెప్పారు.బ్యాగ్,చెప్పులకుమాత్రం నెంబరు వేసి అట్టముక్క లు ఇవ్వటంతో తాను ప్రశ్నించగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగిందని తెలిపారు.దీంతో స్పందించిన శివకృష్ణ ఇక్కడ భక్తులదగ్గర అక్రమవసూళ్ళకుపాల్పడు తున్న విషయం ఆలయడిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్ ఎం.రత్న రాజు దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన ఆయన లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయమనడంతో వెంటనే శివకృష్ణ లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయగా ఆయన స్పందించి తగిచర్యలు తీసుకుంటానని చెప్పి తాను ఉండగానే వాళ్లని పిలిపించి విచారణ చేసి వాళ్ల మీద ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగిందన్నారు.ఒక్క బ్యాగుకు భద్రపరచుటకు నిబంధనలు ప్రకారం 5 రూపాయలు వసూలు చేయాలని, అలాగే బోర్డు పెట్టించడం జరుగుతుందని శివకృష్ణకు ఆలయ ఆలయ డిప్యూటీ కమిషనర్ రత్న రాజు హామీ ఇచ్చినట్లు శివకృష్ణ సందర్భంగా పేర్కొన్నారు.అయితే ఇదంతా కేవలం శివకృష్ణ తన పార్టీ పేరు కానీ హోదా పేరు కానీ చెప్పకుండా ఒక సామాన్య భక్తుడు గానే అక్కడ ఈ రకంగా భక్తుల పాలిట ఒకల్తాతీసుకుని ఇక్కడ జరుగుతున్న అన్యాయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లి అక్రమ దందాకు అడ్డుకట్ట చేయడంతో స్థానికంగా చూసిన వందలాదిమంది భక్తులు శివకృష్ణను ఈ సందర్భంగా అభినందించడంతో తనకు ఇంతకంటే ఏం కావాలని సంతృప్తిని వ్యక్తం చేశారు.



## అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా నిర్మలమ్మ బడ్జెట్....!

### కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల.



కాజులూరు, ఫిబ్రవరి 1(శ్రీచక్ర) భారతీయ జనతా పార్టీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చే ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా ఉందని కాజులూరు మండలం బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అన్నారు. కెమెరా శనివారం కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా రైతుల కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం మూడు లక్షల నుంచి ఐదు లక్షల వరకు పెంచడం,వ్యాపారం చేసే ఎస్సీ, ఎస్టీ మహిళలకురెండు కోట్ల వరకు రుణాలు అందించడం, ఆదాయపు పన్ను పరిధిని 12 లక్షల వరకు పెంచడం ,వంటి ఈ నిర్ణయాన్ని చిన్న, మధ్యతరగతి ఉద్యోగస్తులకు ఉపశమనాన్ని కలిగించే అంశం మన్నారు.క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధుల కోసం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే 36రకాల ఔషధాలపై కష్టం డ్యూటీని పూర్తిగా ఎత్తివేయడం, విద్యా రంగానికి సంబంధించి విద్యార్థుల కోసం50వేల పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయడం, రానున్న 5 యేండ్లలో 75 వేల మెడికల్ సీట్లను పెంచడం,అదేవిధంగాస్థానికంగా 100 విమానాశ్రయాలను ఏర్పాటు చేయడం,కార్మికులకు ప్రత్యేక హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు ఇవ్వడం,స్టార్టప్ కంపెనీలకుప్రోత్సాహం లాంటి నిర్ణయాలు తీసుకోవడం శుభపరిణామన్నారు. ఈ బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని నిర్మలాసీతారామన్ మరోసారి తనదైన మార్క్ చూపిస్తూ తన తొలి ప్రసంగంలోనే పోలవరం అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని 12 వేల కోట్లు కేటాయించిదని అభివృద్ధి పలాలు దేశ ప్రజలందరికీ అందాలన్నదే అందాల మీద తమ లక్ష్యం అని భారతను గ్లోబల్ ఇన్నోవేషన్ ఫవర్ హౌస్ గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలపడం హర్షణీయమన్నారు ఈసందర్భంగా కేంద్ర బడ్జెట్ ప్రకటన పై కాజులూరు బిజెపి శ్రేణులు ఈసందర్భంగా హర్షం వ్యక్తంచేశారు.

## ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్






కోట ఫిబ్రవరి 1 (శ్రీచక్ర) : కోట మండలంలోని చీకళ్ల దిబ్బ ప్రధాన రహదారి వద్ద నూతనంగా నిర్మించిన ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని శనివారం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది.స్వర్గీయ చిల్లకూరు.రామ సుబ్బారెడ్డి సుశీలమ్మ జ్ఞాపకార్థంగా టిడిపి సీనియర్ నాయకులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి వెంకటేశ్వరమ్మ ల సొంత నిధులతో బస్ షెల్టర్ ను నిర్మించడం జరిగింది. నూతనంగా నిర్మించిన ఈ బస్సు షెల్టర్ ను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని ప్రారంభించడానికి విచ్చేసిన గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు కోట మండలం తిమ్మనాయుడుపాలెం చెరువు వద్ద నుండి చిల్లకూరు దశరథరామిరెడ్డి అభిమానులు బైక్ ర్యాలీని చేపట్టి భారీ పూలమాల వేసి,బాణసంచా పేల్చి,మేళ తాళాలతో స్వాగతం పలికారు. నూతనంగా నిర్మించిన ప్రయాణికుల విశ్రాంతి భవనానికి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభిం చారు.అనంతరం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రయాణికుల కోసం ఇలాంటి ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని నిర్మించడం సంతోషదాయకంగా ఉందన్నారు.అంతేకాకుండా చిల్లకూరు. దశరథరా మిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎన్డీసీసీ చైర్మన్ నల్లపరెడ్డి.జగన్మోహన్ రెడ్డి,సీనియర్ టిడిపి నాయకులు చిల్లకూరు. దశరథరామిరెడ్డి,కోకర్ల మధు యాదవ్,తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ ఉపాధ్యక్షులు మద్రి అనిల్, మిాజూరు. మల్లికార్జునరావు,కార్తికేయ మినరల్స్ అధినేత రాయపు.సుబ్రహ్మణ్యం,పాదర్తి కోటారెడ్డి,పొక్కాళి బాలాజీ శెట్టి,బల్లెం.సుధాకర్, తిరుమూరు.మురళి, .బాబు,తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఐ మూర్తి మరణం పట్ల మంత్రి సుభాష్ దిగ్భ్రాంతి.

### ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ.

రామచంద్రపురం, ఫిబ్రవరి 1(శ్రీచక)నిరుపేద కుటుంబం నుంచి పోలీస్ శాఖలో ఉన్నత స్థాయి అధికారిగా ఎదిగిన ఎస్సై ఏజీఎస్ మూర్తి అకాల మరణం చాలా బాధాకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎస్సై మూర్తి ఆకస్మిక మృతి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. మరణ వార్త తెలిసిన వెంటనే తణుకు చేరుకుని ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించి, ఎస్ఐ మూర్తి గారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం, తాను అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం లోని కె.గంగవరం కు చెందిన ఆదుర్తి గంగ సత్యనారాయణ మూర్తి చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి పోలీస్ శాఖలో ఉద్యోగం సంపాదించారని, ఆయన మరణ వార్త వినగానే మనసు కలసివేసిందని అన్నారు.

## రెవిన్యూ సదస్సులు, రీ సర్వే గ్రామసభలలో స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి.

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.**



భీమవరం ఫిబ్రవరి 1 (శ్రీ చక్ర )శనివారం కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో వివిధ రెవెన్యూ అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సమీక్షించారు. గ్రామ రెవిన్యూ సదస్సులు, రీ సర్వే, 22-ఏ ఇళ్ల స్థలాలు క్రమబద్ధీకరణ అంశాలపై డిఆర్ఓ, కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్, జిల్లా సర్వే అధికారి, పాలకొల్లు, వీరవాసరం, గణపవరం, ఇరగవరం, అత్తిలి, తహసిల్దారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు నమోదు, రీ సర్వే, 22-ఏ ఇళ్ల స్థలాలు క్రమబద్ధీకరణ అంశాలపై సమీక్షించి ఈ అంశాలకు సంబంధించి త్వరితగతిన పురోగతి సాధించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా సర్వే ఇన్చార్జ్ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ ల్యాండ్ సూపడెంటెండ్సి హెచ్ రవికుమార్, తాహసిల్దార్లు, వై.దుర్గ కిషోర్, ఏ వి రామాంజనేయులు, వై కె వి అప్పారావు, డివివి సుబ్రహ్మణ్యేశ్వర, ఎం సుందర్ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## విగ్రహ ఏర్పాటు పై హర్షం



ఉదయగిరి ఫిబ్రవరి 1(శ్రీ చక్ర) ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దివంగత పొన్నెబోయిన చెంచు రామయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాను అని హామీ ఇవ్వడం పై రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చెంచల బాబు యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు బయన్న శనివారం నాడు హర్షం వ్యక్తం చేశారు. ఉదయగిరి మండలం లోని గండిపాలెం లో పొన్నెబోయిన చెంచు రామయ్య జలాశయ కాలువల ద్వారా నీటి విడుదలకు వచ్చిన సందర్భంగా శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఈ ప్రకటన చేయడం సంతోషకరంగా ఉందన్నారు.బీసీ నాయకులు చెంచు రామాయ్య ను నూతనంగా శాసనసభ్యులైన కాకర్ల సురేష్ జ్ఞాపకం ఉంచుకొని విగ్రహ ఏర్పాటుకు హామీ ఇవ్వడంపై నియోజకవర్గ ప్రజలు సైతం సంతోషం వ్యక్తపరుస్తున్నారని తెలుగుదేశం పార్టీ బీసీలను గౌరవించే పార్టీ అని స్థానిక శాసనసభ్యులు మరోసారి ఈ ప్రకటన ద్వారా రుజువు చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, గండిపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ వెంకటసుబ్బయ్య, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కేడర్ లో నిస్తేజం

నెల్లూరు, ఫిబ్రవరి 1శ్రీ చక్ర,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ పాలిటిక్స్ లో విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా చేసినా ఎన్నడూ లేని సమస్యలను ఆయన ఎదుర్కొంటున్నారు. అదే సొంత పార్టీ క్యాడర్ నుంచే. ఇటీవల తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు కోటికి చేరడంతో సంతోషించే సమయంలోనే మరొక వైపు సోషల్ మీడియాలో సొంత పార్టీ క్యాడర్ పెడుతున్న పోస్టింగ్ లను చూసి టీడీపీ అగ్రనాయకత్వం ఇబ్బందులను ఎదుర్కొంటుంది. 1995 నుంచి ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు. చంద్రబాబు నాయుడు సహజంగా ఏ నిర్ణయమైనా నేతలతో అంటే పొలిటి బ్యూరో చర్చించి తీసుకుంటారు. ప్రజాస్వామ్య యుతంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన చెబుతారు.. కానీ ఈసారి మాత్రం ఏ నిర్ణయం తీసుకున్నా విపక్ష నేతలు వైసీపీ సోషల్ మీడియా పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా నుంచే ఘాటు కామెంట్స్ వినపడుతున్నాయి. ప్రతి నిర్ణయాన్ని క్యాడర్ పోస్టుమార్టం చేసేస్తుంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ నుంచి వైసీపీ నేతలపై యాక్షన్ లేకపోవడం వరకూ అన్నింటా టీడీపీ కార్యకర్తలు పార్టీ అగ్రనాయకత్వానికి దిశానిర్దేశం చేస్తుంది. ఇంత వరకూ కొడాలి నాని, వల్లభనేని వంశీని ఎందుకు అరెస్ట్ చేయలేదంటూ రోజుకు ఒకసారైనా క్యాడర్ సోషల్ మీడియాలో నిలదీస్తుంది. తమను ఐదేళ్ల కాలంలో ఆ పార్టీ నేతలు అంత ఇబ్బందులు పెట్టినా ఇప్పుడు చూసీ చూడనట్లు వదిలేయడమేంటని నిలదీస్తున్నారు. దీనికి నేతలు సమాధానం చెప్పలేక చేతులెత్తేస్తున్నారు.. ఇక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల విషయాలను కూడా టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు వదిలిపెట్టడం లేదు. ఎవరిమీదనైనా సరే నెగిటివ్ కామెంట్స్ పెట్టేస్తున్నారు. టీడీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే చాలు వెంటనే టీడీపీ సోషల్ మీడియాలో దానికి సంబంధించిన పోస్టింగ్ లు కనపడుతుండటంతో పార్టీ అధినాయకత్వాన్నికలవరానికి గురి చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని పరిస్థితి ఇప్పుడు ఉందని పార్టీ సీనియర్ నేతలే అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గాల్లో జనసేన నేతల జోక్యాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. అలాగే బీజేపీ నేతలను కూడా టీడీపీ సోషల్ మీడియా వదిలిపెట్టడం లేదు.

# కేంద్ర బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది



### ఇది అందరకీ ఆమోదయోగ్యమైన బడ్జెట్.
### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హర్షం.

రామచంద్రాపురం, ఫిబ్రవరి 1 (శ్రీచక)కేంద్ర ఆర్దిక శాఖా మంత్రి నిర్మలాసీతారామన్ మరోసారి తనదైన మార్కు చూపిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఇది ప్రజలందరికీ ఆమోద యోగ్యంగా ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. తెలుగు ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి బ్యాలెన్స్ గ్రాంట్ గా రూ.12,157 వేలకోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి ఫలాలు దేశప్రజలందరకీ అందాలన్నదే లక్ష్యంగా భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్ గా మార్చే దిశగా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తన 2025-2026 బడ్జెట్లో వృద్ధిని వేగవంతం చేయడం, సమగ్ర అభివృద్ధి, ప్రైవేటు రంగ పెట్టుబడులు, కుటుంబ మనోబావాలను పెంచడం, భారత్‌లో పెరుగుతున్న మద్యతరగతి వ్యయశక్తిని పెంపొందించడం, దేశంలో వెనుకబడిన జిల్లాల్లో ధన్ ధాన్య యోజనతో వ్యవసాయానికి పెద్దపీట వేసి రైతులకు తీపికబురు చెప్పిందని, కిసాన్ క్రెడిట్ కార్డులు రూ. 3 లక్షలనుండి 5 లక్షలవరకు పెంపు, పదికీలక రంగాలపై త్వరిత, సమ్మిళిత అభివృద్ధి, పెట్టుబడుల సాధన లక్ష్యంగా బడ్జెట్ ఉందని మంత్రి సుభాష్ వివరించారు. ఇన్ కంటాక్సుపై భారీఊరట కలిగిస్తూ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి మందగించినా భారత్ మెరుగైన పనితీరు సాధించిందని,120 కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు, 8 కోట్ల మంది చిన్నారులు, కోటి మంది బాలింతల కోసం అంగన్‌వాడీ ద్వారా పౌష్టికాహారం దేశవ్యాప్తంగా 50 వేల పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటు రూ.30 వేల పరిమితితో పట్టణ పేదల కోసం యూపీఐ లింక్డ్ క్రెడిట్ కార్డులు,వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు, దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు,జలజీవన్ మిషన్ కింద రూ.15 కోట్ల మందికి రక్షిత మంచినీరు అందించే దిశగా బడ్జెట్ ఉందన్నారు. రాష్ట్రాలు, యూటీలతో ఒప్పందం ద్వారా 100 శాతం మంచినీటి కుళాయిలు, బొమ్మల తయారీలో దేశాన్ని ప్రపంచస్థాయిలో నిలిపేలా ప్రత్యేక కార్యక్రమం తదితర అంశాలుపై ప్రోత్సహం ఇవ్వడం శుభ పరిణామమని మంత్రి సుభాష్ హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్ధులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం.....!

**పార్టీ కార్యాలయం వద్ద ఫీజు పోరు పోస్టర్లు విడుదల ధ్వజమెత్తిన వైసీపీ కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్.**

రామచంద్రపురం, ఫిబ్రవరి 1 (శ్రీచక్ర)ఎన్నికల్లో మోసపూర్తి హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల వారిని మోసం చేసిందని నియోజకవర్గ వైఎస్ఆర్‌సీ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ ధ్వజమెత్తారు. పట్టణంలోని గాంధీపేటలో గల పార్టీ కార్యాయలంలో ఈనెల 5 పార్టీ అధిష్టానం పిలుపు మేరకు నిర్వహించే ఫీజు పోరు కార్యక్రమానికి సంబందించి పార్టీ నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తొలుత ఫీజు పోరు కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019లో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యే సమయానికి అప్పటివరకు చంద్రబాబు పెట్టిన ఫీజు రియంబర్స్ బకాయిలను అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెల్లించారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అధికారం చేపట్టిన చంద్రబాబునాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యార్ధుల జీవితాలతో అడుకుంటుందని విమర్శించారు. ఫీజు రియంబర్స్‌మెంటు బకాయిలను వెంటనే విడుదల చేయకపోవటంతో ప్రవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్ధుల జీవితాలతో అడుకుంటున్నా యన్నారు.విద్యార్ధుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీల నుంచి పంపించి వేస్తున్నారని, తక్షణమే ఈ పరిస్థితిని ప్రభుత్వం నివారించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉన్న నాలుగు త్రైమాసిక బకాయిలుగా పెట్టిన ఫీజు






రియంబర్స్‌మెంటు, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన రూ. 3900 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్ధులు చదువుమధ్యలోనే నిలిపివేయాల్సిన దుస్థితిని ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ప్రభుత్వం తక్షణమే తన వైఖరిని మార్చుకుని విద్యార్ధులను ఆదుకోవాలని సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు ఈనెల 5న ఫీజు పోరులో భాగంగా అమలాపురం కలెక్టరేట్‌కు నియోజకవర్గం నుంచి తరలివెళ్లి వినతి పత్రాన్ని అందించనున్నట్లు సూర్యప్రకాశ్ అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, ఎంపీపీ అంబటి భవానీ, కౌన్సిలర్‌లు పెంటపాటి శ్రీను, పోతంశెట్టి గోపాలకృష్ణ, దుర్గారావు, కో ఆప్షన్ మెంబర్ గుబ్బల గణ, పట్టణ వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ గాధంశెట్టి శ్రీధర్, పార్టీ నేతలు వాసంశెట్టి శ్యాం, పెట్టా శ్రీనివాసరావు, పంపన సుబ్బారావు, సత్తిశంకర్‌రెడ్డి, నియోజకవర్గంలోని కె.గంగవరం, కాజులూరు, రామచంద్రపురం మండలాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు,సర్పంచ్‌లు, మున్సిపాలిటీ కౌన్సిలర్‌లు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతే రాష్ట్రానికి వెన్నుముక

**రైతుల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయం**
**గండిపాలెం రిజర్వాయర్ కాలువలకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!**
**రైతుబిడ్డగా పిఎస్ఆర్ గండిపాలెం రిజర్వాయర్ అభివృద్ధికి కృషి చేస్తా..!**
**దివంగత మాజీ ఎమ్మెల్యే పోలుబోయిన చెంచురామయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తా..!**
**శాసనసభ్యులు కాకర్ల సురేష్..!**

ఉదయగిరి ఫిబ్రవరి 1(శ్రీ చక్ర)మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గానికి వరప్రసాద్ ని అయిన పిఎస్ఆర్ గండిపాలెం రిజర్వాయర్ కుడి ఎడమ కాలువలను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా శనివారం నాడు ప్రారంభించారు. ప్రాజెక్టు చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, కాలువల అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, ఇరిగేషన్ శాఖ అధికారులు స్థానిక నాయకులతో కలిసి కుడి ఎడమ కాలువ గేట్లను ఎత్తి కాలువకు నీళ్లను వదిలారు. 15 లక్షల రూపాయలతో కాలువ పూడిక తీత పనులను పూర్తి చేసి నీటిని వదిలి





రైతాంగానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ పిఎస్ఆర్ గండిపాలెం రిజర్వాయర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. ప్రాజెక్టు కట్టపై దివంగత మాజీ ఎమ్మెల్యే పొలుబోయిన చెంచురామయ్య విగ్రహాన్ని ప్రతిష్ట చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు పరిశ్రమలను తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. కాలువ పనులు పూర్తి చేసి నీటిని వదలడం ద్వారా 21 గ్రామాలకు సంబంధించిన సుమారు నాలుగువేల ఎకరాలు సాగులోకి వస్తాయని తెలిపారు. ప్రాజెక్టు నీటిమట్టం 21 అడుగులు ఉండగా దాని సామర్థ్యం 35 అడుగులు అన్నారు. అందుచేత పూర్తిగా ఆయుకట్టుకు నీటిని వదలలేని పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన మెట్ట ప్రాంత వరప్రసాది ని గండిపాలెం రిజర్వాయర్ రూపురేఖలు మారుస్తానని తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. పురోహితులు జల హారతినిచ్చి కాలువకు నీటిని వదిలారు. అనంతరం గండిపాలెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా అదే గ్రామంలోని మినీ గోకులాన్ని ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండలం గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## చిట్టేడు బ్రాందీ షాపులో చోరీ కోటా

ఫిబ్రవరి 1( శ్రీ చక్ర) : కోట మండలం చిట్టేడు గ్రామ పంచాయతీలోని మెట్రో వైన్స్ షాపులో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకుంది.ఈ మేరకు స్థానికులు గుర్తించి ఎక్సైజ్ అధికారులకు తెలియజేశారు. ఎక్సైజ్ అధికారులు,స్థానిక ఎస్సై పవన్ కుమార్ చోరీ జరిగిన ప్రదేశాన్నిక్షుణ్ణంగా పరిశీలించారు.సుమారు 1,70,000 రూపాయలు చోరీ జరిగినట్లు గుర్తించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అదేవిధంగా సీసీ పుటేజీ ల ద్వారా చోరీ చేసిన వ్యక్తులు ఫొటోలు దొరికాయి.చోరీ చేసిన వ్యక్తులు ఎవరనేది పోలీసుల గుర్తించాలి.

# స్పోర్ట్స్ న్యూస్





## యువకులు క్రీడల్లో సత్తా చాటాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, ఫిబ్రవరి 01 (శ్రీచక్ర): విద్యార్థులు, యువకులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని, యువత పోటీ కార్యక్రమాల్లో పాల్గొని తమలో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. శనివారం పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన పత్తికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, పత్తికొండ శాసనసభ్యులు కెఈ శ్యాంబాబు, శాప్ ఛైర్మన్ రవి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తికొండలో సౌత్ ఇండియా టోర్నమెంట్ స్థాయిలో 5 రాష్ట్రాలకి సంబంధించిన 42 టీమ్ లతో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేసిన పత్తికొండ ఎమ్మెల్యే గారిని అభినందిస్తున్నామన్నారు..ఇలాంటి కార్యక్రమాలు క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు.. విద్యార్థులు, యువకులు అందరూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభ బయటకు వస్తుందన్నారు. మన దేశంలో ఐపిఎల్ మొదలు పెట్టిన తర్వాత ఇండియన్ క్రికెట్ సినారియో మారిపోయిందన్నారు.. ఐపిఎల్ లాంటి క్రీడల నిర్వహణ తర్వాత నిజమైన ప్రతిభ బయటకు రావడం జరిగిందన్నారు.. క్రీడల్లో పాల్గొనడం ద్వారా పోటీతత్వం,క్రమశిక్షణ అలవడుతుందని, విద్యార్థులు,యువత ఖచ్చితంగా క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాల్సిన అవసరం చాలా ఉందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ బిటి నాయుడు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ సౌత్ ఇండియా స్థాయిలో 5 రాష్ట్రాలకి సంబంధించిన 42 టీమ్ లను ఆహ్వానిస్తూ నిర్వహించడమనేది కర్నూలు జిల్లా చరిత్రలో మొదటిసారి అన్నారు... ఇలాంటి కార్యక్రమాన్ని పత్తికొండ ఎంఎల్ఏ ఇంత గొప్ప స్థాయిలో నిర్వహించడం అభినందనీయమన్నారు. మట్టిలో మాణిక్యాలను తీసినట్లుగా ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రతిభ ఉండే వారిని గుర్తించవచ్చునన్నారు.. ఇలాంటి కార్యక్రమాలను యువకులు వినియోగించుకొని అఖిల భారత స్థాయిలో ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ యువత, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ బయటికి తీసేందుకు సౌత్ ఇండియా టోర్నమెంట్ స్థాయిలో 5 రాష్ట్రాలకు సంబంధించిన 42 టీమ్ లతో నీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.శాప్ ఛైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని క్రీడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా మార్చాలి, క్రీడాకారులను అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పతకాలు సాధించే వారీగా తీర్చిదిద్దాలని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు దిశానిర్దేశం చేయడం జరిగిందన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అన్ని రంగాల అభివృద్ధితో పాటు క్రీడారంగం అభివృద్ధికి కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు... పిల్లలు మానసికంగా ఉల్లాసంగా ఉండాలన్న, దృఢంగా ఉండాలన్న క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలో క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో నారా చంద్రబాబునాయుడు గారు ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసే విధంగా క్రీడాకారులను తయారు చేసే విధంగా 2002-03వ సంవత్సరంలో హైదరాబాద్ లో నేషనల్ గేమ్స్ పెట్టడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఉండే క్రీడాకారులందరినీ హైదరాబాద్ కు రప్పించడం జరిగిందని, గచ్చిబౌలి పరిసరాల ప్రాంతాల్లో ది బెస్ట్ అకాడమీ లు తీసుకొని వచ్చారన్నారు.. అప్పుడు పుల్లల గోపీచంద్ గారు అకాడమీ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం సహాయ సహకారాలు ఇవ్వడం జరిగిందన్నారు. తద్వారా చాలామంది క్రీడాకారులకు ఒలంపిక్స్ లో పతకాలు వచ్చాయి అంటే దానికి మూల కారణం చంద్రబాబు నాయుడు గారు వేసిన ఫౌండేషన్ అన్నారు.రాష్ట్ర విభజన జరిగిన అనంతరం 2014 సంవత్సరంలో నారా చంద్రబాబునాయుడు గారు మరల ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్రీడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గంలో క్రీడా వికాస కేంద్రాలు, మల్టీ పర్పస్ స్టేడియంలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అప్పటిలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు 13 నియోజకవర్గాలకు క్రీడా వికాస కేంద్రాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయంలో పూర్తి అయ్యే దశలో ఉన్న క్రీడా వికాస కేంద్రాలను మధ్యలోనే నిలిపి వేసి క్రీడ రంగాన్ని నాశనం చేశారన్నారు.... వాటిని పూర్తి చేసినట్లయితే ఎంతో మంది పిల్లలు ఇక్కడే శిక్షణ తీసుకొని సర్టిఫికెట్లు, పతకాలు తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు అయ్యేవారన్నారు.. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి అసంపూర్తిగా ఉన్న క్రీడా వికాస కేంద్రాలను పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్ ను క్రీడా ఆంధ్రప్రదేశ్ గా మార్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో క్రీడా అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. సిఎం గారు మంచి స్పోర్ట్స్ పాలసీ ప్రకటించడం జరిగిందని అందులో ఒలింపిక్స్ గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులకు 7 కోట్ల రూపాయలు పారితోషికం, సిల్వర్ మెడల్ సాధించిన వారికి 5 కోట్ల పారితోషికం, బ్రాంజ్ మెడల్ సాధించిన వారికి 3 కోట్ల రూపాయల పారితోషికం ఇవ్వడంతో పాటు గ్రూప్-1 ఉద్యోగాన్ని ఇచ్చి క్రీడాకారులను గౌరవించడం జరుగుతుందన్నారు. నేషనల్, ఆఫ్రో, ఏషియన్, ఖేలో ఇండియా క్రీడలలో పాల్గొని పతకాలు సాధించిన ఇన్సెంటివ్స్ ప్రకటించడం జరిగిందన్నారు.. స్కూల్స్ గేమ్స్ లో నేషనల్ స్థాయిలో పతకాలు సాధించిన వారికి కూడా 3 లక్షల రూపాయలు ఇన్సెంటివ్స్ ఇచ్చేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. క్రీడల్లో ఉద్యోగ రిజర్వేషన్ ను 2 శాతం నుండి 3 శాతం వరకు పెంచడం జరిగిందన్నారు. అదే విధంగా యూనిఫాం జాబ్స్ కూడా డైరెక్ట్ రిక్రూట్మెంట్ 5 శాతం, కోచ్స్ గా 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ క్రీడా రంగంపై అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి పాఠశాలకు గ్రౌండ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రతి జిల్లాకు ఒక డ్రెస్ కోడ్ ను కేటాయించడం జరిగిందన్నారు. గతంలో క్రీడల నిర్వహణ కోసం ప్రజాప్రతినిధులు నుండి నిధులు కోరే అవకాశం ఉండేదని కానీ ఇప్పుడు మొట్టమొదటిసారి ముందుగానే 50 శాతం నగదును టిఎ, డిఎ రూపంలో ఇచ్చిన ఏకైక విద్య శాఖ మంత్రి అన్నారు... పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువ శాతం ఆడే క్రీడలకు సంబంధించి మెటీరియల్ ను ఆన్లైన్ లో హెడ్ మాస్టర్స్, పిటి లకు లాగిన్స్ ఇచ్చి సుమారు 18 కోట్ల రూపాయలకు టెండర్ కాల్ ఫార్ చేసిన ఏకైక విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు అన్నారు. ఉపాధి హామీ క్రింద స్కూల్ గ్రౌండ్స్ ను మరమ్మత్తులు చేసేలా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు కూడా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా పాఠశాల గ్రౌండ్స్ ను పరిశీలించి వాటిని అభివృద్ధి చేయడంతో పాటు గ్రామంలో ఎవరైనా క్రీడాకారులు క్రీడల పట్ల ఆసక్తిగా ఉంటే వారిని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత పత్తికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంలో టాస్ వేసి క్రీడలను జిల్లా కలెక్టర్, పత్తికొండ శాసనసభ్యులు ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బ్యాటింగ్ చేయగా, పత్తికొండ శాసనసభ్యులు బౌలింగ్ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, నాయకులు తిక్కారెడ్డి, తుగ్గలి నాగేంద్ర, సాంబశివా రెడ్డి,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడల అభివృద్ధికి సహకరించండి


### మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కి శాప్ ఛైర్మన్ వినతి





కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 1 (శ్రీ చక్ర ) : రాయలసీమ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించిన విధంగానే ఉమ్మడి కర్నూలు జిల్లాలోని క్రీడల అభివృద్ధికి సహకరించాలని ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్‌ను ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు. జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలుకు విచ్చేసిన శాప్ ఛైర్మన్ రవినాయుడు మాజీ రాజ్యసభ సభ్యులు వెంకటేష్‌ను ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురూ ఏపీలోని క్రీడలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. తొలుత కర్నూలు జిల్లాలో చేపట్టాల్సిన క్రీడల అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు టీజీ వెంకటేష్‌కు వివరిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఏదొక క్రీడను దత్తత తీసుకుని ఆ క్రీడలో రాణిస్తున్న క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. అలాగే సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా క్రీడల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను సమకూర్చేందుకు సహకరించాలన్నారు. గతంలో టీజీవీ హయాంలో సొంత నిధులను వెచ్చించి క్రీడా పోటీలను నిర్వహించిన విధంగానే ప్రస్తుత పరిస్థితుల్లోని క్రీడల అభివృద్ధికి సహాయపడాలని విన్నవించారు. గతంలో క్రీడాకారులను ప్రోత్సహించే వ్యక్తిగా ముందంజలో ఉన్న వ్యక్తిగా, క్రీడల ప్రోత్సహానికి టీజీవీ లాంటి వారి అవసరం ఉందని ఆకాంక్షించారు. టీజీవీ ముందుకొస్తే క్రీడలకు పూర్వవైభవం చేకూరుతుందని రవినాయుడు కోరారు. దీనిపై టీజీ.వెంకటేష్ సానుకూలంగా స్పందించి క్రీడారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న ప్రభుత్వానికి, స్పోర్ట్స్ అథారిటీకి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నంద్యాల డిఎస్డిఓ ఎం.ఎన్.వి. రాజు, జిల్లా క్రీడా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇదే అన్యాయం టీమిండియాకు జరిగితే దేశం మొత్తం గగ్గోలు పెట్టేది!



ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా పుణె వేదికగా జరిగిన నాలుగో టీ20లో టీమిండియా విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా బరిలోకి దిగడం వివాదాస్పదమైంది. శివమ్ దూబే స్థానంలో ఇన్నింగ్స్ మధ్యలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అరంగేట్రం చేసిన హర్షిత్ రాణా.. మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ కనబర్చాడు. భారత బ్యాటింగ్ సందర్భంగా ఆఖరి ఓవర్‌లో జేమీ ఓవర్టన్ వేసిన బౌన్సర్ శివమ్ దూబే హెల్మెట్‌కు బలంగా తాకింది. రూల్స్ ప్రకారం ఫిజియోలు వచ్చి అతన్ని పరీక్షించారు. బాగానే ఉందని చెప్పిన శివమ్ దూబే బ్యాటింగ్ కూడా కొనసాగించాడు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ అతను ఫీల్డింగ్ చేయలేదు.రెండు ఓవర్ల తర్వాత అతని స్థానంలో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా బరిలోకి దిగాడు. 3 కీలక వికెట్లు తీయడంతో పాటు ఓ క్యాచ్ కూడా అందుకున్నాడు. అయితే హర్షిత్ రాణాను కంకషన్ రూల్స్‌కు విరుద్ధంగా ఆడించారని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్‌తో పాటు మాజీ క్రికెటర్లు ఆరోపిస్తున్నారు. శివమ్ దూబేకు హర్షిత్ రాణా సరిపోలే ఆటగాడు కాదని ఆగ్రహం వ్యక్తం చేశాడు.అయితే ఈ వ్యవహారంపై సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్ టీమిండియాకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాడని ఆరోపిస్తున్నారు. పేస్ ఆల్‌రౌండర్ అయిన శివమ్ దూబే స్థానంలో స్పెషలిస్ట్ పేసర్ హర్షిత్ రాణాను ఎలా అనుమతిస్తారని ప్రశ్నిస్తున్నారు. హర్షిత్ రాణాకు బ్యాటింగ్ చేసే సామర్థ్యం ఉన్నా అతను ఆల్‌రౌండర్ కాదని కామెంట్ చేస్తున్నారు.ఇదే అన్యాయం టీమిండియాకు జరిగితే దేశం మొత్తం గగ్గోలు పెట్టేదని అభిప్రాయపడుతున్నారు. టీమిండియానే ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లి.. ఓ మ్యాచ్‌లో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా ఆల్‌రౌండర్‌కు బదులు స్పెషలిస్ట్ పేసర్ బరిలోకి దిగి విజయం సాధిస్తే.. తొండాట, అన్యాయమని ప్రత్యర్థి జట్టుపై దుమ్మెత్తిపోసేవారని కామెంట్ చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిచినా.. ఇది అన్యాయమని మండిపడుతున్నారు.అయితే శివమ్ దూబేకు తలనొప్పి లక్షణాలు రావడంతోనే కంకషన్ సబ్‌స్టిట్యూట్‌ను బరిలోకి దించామని, మ్యాచ్ రిఫరీదే తుది నిర్ణయమని తమ తప్పేం లేదని మోర్నీ మోర్కెల్ వివరణ ఇచ్చాడు. హర్షా భోగ్లే వంటి ప్రముఖ కామెంటేటర్లు మాత్రం మ్యాచ్ రిఫరీ నిర్ణయాన్ని తప్పుబడుతున్నారు.

### అందుకే కంకషన్ సబ్‌స్టిట్యూషన్.. మా తప్పులేదు: టీమిండియా కోచ్

టీమిండియా యువ పేసర్ హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేయడం తీవ్ర వివాదాస్పదమైంది. నిబంధనలకు విరుద్ధంగా హర్షిత్ రాణాను ఆడించారని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్‌తో సహా మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా పుణె వేదికగా శుక్రవారం జరిగిన నాలుగో టీ20లో సమష్టిగా రాణించిన టీమిండియా 15 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో 3-1తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకుంది.అయితే ఈ మ్యాచ్‌లో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా టీ20ల్లోకి అరంగేట్రం చేసి మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ కనబర్చాడు. మూడు కీలక వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. శివమ్ దూబే కంకషన్ గాయానికి గురవ్వడంతో అతని స్థానంలో బరిలోకి దిగాడు. చివరి వరకూ బ్యాటింగ్ చేసిన శివమ్ దూబేకు సడెన్‌గా ఎందుకు కంకషన్ అవసరమయ్యాడు? హర్షిత్ రాణాను ఎలా ఎంపిక చేశారనే ప్రశ్నలు వచ్చాయి. వీటికి టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ సమాధానం ఇచ్చాడు.శివమ్ దూబేకు తలనొప్పి లక్షణాలు మొదలైనట్లు చెప్పడంతోనే కంకషన్ సబ్‌స్టిట్యూట్‌ను వాడుకున్నామని తెలిపాడు. మ్యాచ్ రిఫరీ అనుమతితోనే హర్షిత్ రాణాను బరిలోకి దించామని స్పష్టం చేశాడు. 'బ్యాటింగ్ సమయంలో శివమ్ దూబే హెల్మెట్‌కు బంతి బలంగా తాకింది. ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో తలనొప్పిగా ఉందని దూబే సమాచారమిచ్చాడు. దాంతో అతనికి బదులుగా మరొకరిని మ్యాచ్ రిఫరీకి తెలియజేశాం. సరైన సబ్‌స్టిట్యూట్ పేరునే ఇచ్చాం.ఆ తర్వాతే రిఫరీ నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో హర్షిత్ రాణా డిన్నర్ చేస్తున్నాడు. వెంటనే సిద్ధమై ఫీల్డింగ్‌కు దిగాడు. అసాధారణ బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఎవరినైనా ఆడించే అధికారం ఎవరికి ఉండదు. పేరు ఇవ్వడం వరకే మా పని. మ్యాచ్ రిఫరీ తుది నిర్ణయం తీసుకుంటారు. రిఫరీ నుంచి అనుమతి రావడంతోనే హర్షిత్ రాణాను బరిలోకి దించాం.'అని మోర్నీ మోర్కెల్ చెప్పుకొచ్చాడు.అయితే శివమ్ దూబేకు హర్షిత్ రాణా సరిపోలే ఆటగాడు కాదని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ వాదిస్తున్నాడు. ఈ విషయాన్ని మ్యాచ్ రిఫరీతోనే తేల్చుకుంటానని తెలిపాడు. కనీసం తమకు సమాచారం ఇవ్వకుండా బరిలోకి దించారని ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే రూల్స్ ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూట్‌పై పూర్తి నిర్ణయం మ్యాచ్ రిఫరీదే. ఈ నిర్ణయాన్ని సవాల్ చేసే అధికారం కూడా ప్రత్యర్థి జట్టుకు లేదు. ఆఖరి టీ20లో టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ ఆడుతాడని మోర్నీ మోర్కెల్ తెలిపాడు.




## గుంటూరులో రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు.

### దివ్యాంగ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం: డాక్టర్ రవి కృష్ణ



నంద్యాల ఫిబ్రవరి 01- ఫిబ్రవరి రెండవ తేదీన గుంటూరు జిల్లా మంగళగిరి స్పెషల్ పోలీస్ బెటాలియన్ మైదానంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పారా స్పోర్ట్స్ అథ్లెటిక్ మీట్ దివ్యాంగుల క్రీడా పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొనే క్రీడాకారులను శని వారం నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ ,ఎం.పీ.వి.రమణయ్య నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ప్రకటించారు.జనవరి 25 వ తేదీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో జరిగిన నంద్యాల జిల్లా స్థాయి దివ్యాంగ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారి నుండి వీరిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. శారీరక దివ్యాంగులలో హనీఫ్ ఖాన్, భరత్ ,దుర్గారావు, అంధుల విభాగం లో శ్రీకాంత్, సోమేశ్వర్ రెడ్డి,విశ్వనాథ్, మహేష్ లు 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందాలలో,లాంగ్ జంప్,షాట్ పుట్,జావలిన్ విభాగాలలో పాల్గొంటారని తెలిపారు. వీరికి ఎంట్రీ ఫీజు, క్రీడా దుస్తులు,రవాణా సౌకర్యం జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం తరపున ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎంపికైన దివ్యాంగ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి విజేతలుగా నిలవాలని, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య, శుభాకాంక్షలు తెలిపి అభినందిం చారు.ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య, కోశాధికారి ఆలా మధు,కార్యవర్గ సభ్యులు వీర భరతుడు,కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, ఎంపికైన క్రీడాకారులు పాల్గొన్నారు.




# హింసతో దర్శకుడి నుంచి టైటిల్ లాగిన నాగవంశీ





విజయ్ దేవరకొండ మరోసారి తన హై వోల్టేజ్ యాక్షన్ మార్క్ చూపించేందుకు సిద్ధమవుతున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతున్న స్పై యాక్షన్ డ్రామా ఎఆ 12 అనే వర్కింగ్ టైటిల్‌తో ఎంతో కాలంగా ప్రేక్షకుల ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమా కోసం విజయ్ తన లుక్, బాడీ లాంగ్వేజ్‌లో కొత్త ప్రయోగం చేస్తుండటంతో, ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై మంచి హైప్ ఉంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. గౌరవం ఆత్మగౌరవం కోల్పోయానన్న స్టార్ హీరో ఇక విజయ్ దేవరకొండకు ఈ ప్రాజెక్టు చాలా ప్రత్యేకమైనదిగా మారబోతోందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. 'లైగర్' వంటి ప్రాజెక్ట్‌తో ఊహించని ఫలితాన్ని అందుకున్న విజయ్, ఈ సినిమా ద్వారా మళ్లీ ఫామ్‌లోకి రావాలని చూస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి టేకింగ్ స్టైల్, కథల ఎంపిక అందరికీ ప్రత్యేకంగా ఉంటుంది. 'జెర్సీ' లాంటి ఎమోషనల్ కథతో ప్రేక్షకులను ఆకట్టుకున్న గౌతమ్, ఇప్పుడు పూర్తి యాక్షన్ మోడ్‌లోకి మారడం అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే సినిమా టైటిల్‌కు సంబంధించి ఎన్నో ఊహాగానాలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. ఫ్యాన్స్ కూడా సోషల్ మీడియాలో మేకర్స్ ను ట్యాగ్ చేస్తూ గట్టిగానే అడుగుతూ వచ్చారు. ఇక చివరకు, ఈ విషయం గురించి నిర్మాత నాగ వంశీ స్పందించారు. "మీ అందరి అభ్యుస్ తరువాత.. నేను గౌతమ్ ని చాలా హింస పెట్టాక.. ఫైనల్ గా మేము టైటిల్ లాక్ చేశాం. ఎఆ12 టైటిల్ త్వరలోనే వస్తుంది" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ఫైనల్ గా ఇన్నాళ్ళకు ఫ్యాన్స్ ఎప్పటినుంచో వేచిచూస్తున్న టైటిల్ అనౌన్స్‌మెంట్ త్వరలో రానుందని హామీ ఇచ్చారు. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం, ఈ సినిమా టైటిల్ తో పాటు, గ్లింప్స్ కూడా ఫిబ్రవరి 7 విడుదల చేయనున్నారని సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది. ఎఆ 12 కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కలిసి భారీ బడ్జెట్ కేటాయించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండటంతో, మ్యూజిక్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా మారబోతోంది. ముఖ్యంగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన బలం అవుతుందని చెబుతున్నారు. విజయ్ దేవరకొండ ఈ సినిమాలో ఓ పవర్‌ఫుల్ స్పైగా కనిపించబోతున్నారని, ఆయన క్యారెక్టర్ డిజైన్ ఇప్పటివరకు చేసిన పాత్రలకు పూర్తిగా భిన్నంగా ఉంటుందని సమాచారం.



# శ్రీకాకుళం తండేల్స్ చైతన్య రియల్ హీరోలు!

నాగచైతన్య, సాయి పల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ' తండేల్' పాన్ ఇండియా లో రిలీజ్ కి రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో అంచనాలు పీక్స్ కు చేరాయి. మరోవైపు యూనిట్ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తుంది. రిలీజ్ కి ఇంకా వారం రోజులే సమయం ఉండటంతో అన్ని మీడియా సంస్థల్ని యూనిట్ చుట్టేస్తోంది. నిన్నరోజున చెన్నైలో తమిళ వెర్షన్ ట్రైలర్ ను హీరో కార్తీ రిలీజ్ చేసాడు. అక్కడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నిలిచింది. సినిమాపై యూనిట్ అంతా చాలా ధీమాగా ఉంది. నాగచైతన్య దుల్లగొట్టస్తానంటున్నాడు. ఈ సినిమాతో చైతన్య 100 కోట్ల క్లబ్ లో చేరడం ఖాయమంటూ అక్కినేని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మేకర్స్ కూడా అంతే ధీమాగా ఉన్నారు. అయితే చైతన్య చెన్నై ఈవెంట్ లో కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేసాడు. శ్రీకాకుళం తండేల్స్ నా రియల్ హీరోలు అంటూ చైతన్య వ్యాఖ్యానించాడు. టీజర్ ఎలా ఉందంటే? ఈ సందర్భంగా స్టోరీ కూడా రివీల్ చేసాడు. 'శ్రీకాకుళం నుంచి కొంత మంది జాలర్లు గుజరాత్ కు వెళ్లి అక్కడ నుంచి అనుకోకుండా పాకిస్తాన్ బోర్డర్ లో కి ఎంటర్ అవుతారు. ఆ తర్వాత అక్కడ అరెస్ట్ అవ్వడం...తప్పించుకుని రావడం చాలా ఎగ్జైటింగ్ గా ఉంటుంది. ఇదంతా చాలా పెద్ద కథ. స్టోరీ వినగానే చాలా ఎగ్జైటింగ్ అయ్యాను. శ్రీకాకుంళం జాలర్లతో నేరుగా వెళ్లి మాట్లాడాను. వాళ్లు ఎలా ఉంటారో? వాళ్ల ఆహార్యం ప్రతీది తెలుసుకున్నాను. వాళ్లను చాలా క్లోజ్ గా స్టడీ చేసి చేసిన చిత్రమిది. వాళ్లే నా రియల్ హీరోలు. ఇలాంటి సినిమా నాతో చేయడం అన్నది నేను చేసుకున్న అదృష్టం గా భావిస్తున్నాను' అని అన్నారు. 'తండేల్' ఫిబ్రవరి 7న రిలీజ్ అవుతుంది. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్నాడు.




# ఫిబ్రవరి 1 నుంచి చరణ్ షాకింగ్ లుక్!




ఆర్సీ 16 షూటింగ్ కి బ్రేక్ పడిన సంగతి తెలిసిందే. 'గేమ్ ఛేంజర్' రిలీజ్ నేపథ్యంలో రామ్ చరణ్ ఆ సినిమా ప్రచారం పనుల్లో బిజీ అవ్వడం..అటుపై రిలీజ్ అవ్వడం...ఫలితం తారుమారు అవ్వడంతో? ఆర్సీ 16 కిక్ స్టార్ట్ కాలేదు. మైసూరులో తొలి షెడ్యూల్ అనంతరం చరణ్ విరామం ఇచ్చేసారు. ఈనేపథ్యంలో తదుపరి షెడ్యూల్ కి రంగం సిద్దమైంది. ఇప్పటికే దర్శకుడు బుచ్చిబు సర్వం సిద్ధం చేసి రెడీగా ఉన్నాడు. హైదరాబాద్ లో ప్రత్యేకంగా సెట్లు నిర్మించారు. ఇందులో నైట్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఈ సెట్లు కూడా నైట్ షూట్ కి అనువుగా ఉండేలా ప్రత్యేకంగా సిద్ధం చేసినవి. పీరియాడిక్ స్టోరీ కావడంతో? నాటి వాతావరణాన్ని ప్రతిబింబించేలా సెట్లు నిర్మించారు. అయితే ఫిబ్రవరి 1 నుంచి చరణ్ షూటింగ్ లో పాల్గొంటాడు. దీనికిసం బంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇవన్నీ నైట్ సన్నివేశాలే కావడంతో చరణ్ కేవలం నైట్ మాత్రమే హాజరవుతాడు.అంటే డే అంతా చరణ్ విరామంలో ఉంటారు. ఆయన పడుకోవడం కూడా పగలే జరుగుతోంది. నైట్ అంతా షూట్ చేస్తారా? లేక కొన్ని గంటల పాటు పనిచేసి ప్యాకప్ చెబుతారా? అన్నది తెలియాలి. ఈ షెడ్యూల్ కోసం చరణ్ ప్రత్యేకంగా సన్నధం అయ్యాడు. భారీగా తల, గెడ్డం పెంచాడు. శరీరాన్ని మరింత ధృండంగా మార్చాడు. భారీ దేహంతో కనిపిస్తాడుట. రోల్ కాస్త రగ్గడ్ గా ఉండటంతో? అందుకు తగ్గట్టు సన్నధమైనట్లు తెలుస్తోంది. మరోసారి ఊర మాస్ చరణ్ ని తెరపై చూస్తామని అంటున్నారు . చరణ్ లుక్ చాలా డిఫరెంట్ గా ఉంటుందం టున్నారు. చరణ్ కెరీర్ లోనే నెవెర్ బిఫోర్ లుక్ గా మారిపోతుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. రేపటి నుంచి షూటింగ్ మొదలైతే? ఆ లుక్ కి సంబంధించి మరిన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు లీకయ్యే అవకాశం ఉంది.

# మల్టీస్టారర్ కోసం నేషనల్ క్రష్ ని దించుతున్నాడా?

ఇప్పటికే నేషనల్ క్రష్ రష్మిక మందన్నా పాన్ ఇండియాలో సంచలన బ్యూటీగా మారిపోయింది.' పుష్ప-2' విజయం తో పాన్ ఇండియాలో ఆమె రేంజ్ అంతకంతకు రెట్టింపు అయింది. కొన్నాళ్ల పాటు రష్మిక కెరీర్ కి ఎలాంటి ఢోకా లేదు. జీవితం నల్లేరు మీద నడకలా సాగిపోతుంది. వద్దన్నా అవకాశాలు వస్తూనే ఉంటాయి. రష్మిక సైతం తాను ఏమాత్రం ఊహించని ఫేజ్ కి వెళ్లిపోయింది. స్టార్ హీరోలే ఆమె కోసం ఎదురు చూసే రోజులు వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. మామూలుగా లేదుగా.. బెంగుళూరు నుంచి ఓ నటి ఇంతగా సంచలనం అవ్వడం అన్నది ఇదే తొలిసారి. ప్రస్తుతం రష్మిక చేతిలో చాలా ప్రాజెక్ట్ లున్నాయి. ఈ నేపథ్యంలో అమ్మడు అట్లీ ప్రాజెక్ట్ లోనూ భాగమయ్యే అవకాశం కనిపిస్తోంది. 'జవాన్' తర్వాత అట్లీ బాలీవుడ్-కోలీవుడ్ లో భారీ మల్టీస్టారర్ కు రంగం సిద్ధం చేస్తున్నాడు. హిందీ నుంచి సల్మాన్ ఖాన్ హీరోగా తీసుకుంటున్నాడు. అలాగే కోలీవుడ్ నుంచి రజనీకాంత్ గానీ, కమల్ హాసన్ గానీ తీసుకుని భారీ మల్టీస్టారర్ చేయాలని చూస్తున్నాడు. ం ఇప్పటికే స్టోరీ సిద్ధమైంది. బాలీవుడ్ నుంచి దాదాపు సల్మాన్ ఖాన్ ఫైనల్ అయినట్లే. కోలీవుడ్ హీరో విషయంలో ఇంకా తర్జన భర్జన నడుస్తోంది. ఈనేపథ్యంలో ఇదే ప్రాజెక్ట్ లో రష్మిక మందన్నాని ఓ హీరోయిన్ గా తీసుకోవాలనుకుంటున్నాడుట. ఇటీవలే అట్లీ స్టోరీ వినిపించాడుట. నచ్చడంతో రష్మిక కూడా గ్రీన్ సిగ్నెల్ ఇచ్చిందని సమాచారం. ఇలాంటి సమయంలో రష్మిక మల్టీస్టారర్ లో భాగమైతే ఆమె క్రేజ్ ఇంకా రెట్టింపు అవుతుంది. బాలకృష్ణ ఇప్పటికే రష్మిక హీరోయిన్ గా సల్మాన్ ఖాన్ తో కలిసి 'సికిందర్' చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. సీనియర్ హీరోతో అమ్మడు కొన్ని రొమాంటిక్ సన్నివేశాల్లోనూ నటిస్తుందనే ప్రచారం ఉంది. తాజాగా మరోసారి అదే హీరో మల్టీ స్టారర్ లో ఛాన్స్ రావడం అంటే గొప్ప విషయమే. అట్లీ సినిమాల్లో హీరోయిన్ల పాత్రకు మంచి స్కోప్ ఉంటుంది. పెర్ఫార్మెన్స్ కి ఛాన్స్ ఉంటుంది. అలాంటి అవకాశాన్ని రష్మిక ఎందుకు వదులుకుంటుంది.



# సాయి పల్లవి వ్యక్తిత్వానికి ఫ్యాన్ అయిపోయా: చందూ మొండేటి

స్టార్ హీరోయిన్ తో సినిమా అంటే ఆమె కోసం రెమ్యూనరేషన్ పరంగానే కాదు, మిగిలిన రూపాల్లో కూడా ఖర్చు చాలా ఎక్కువ అవుతుంటుంది. ఆ హీరోయిన్ ఎక్కడికి వెళ్లినా వెంట ఓ ఐదాగురు స్టాఫ్ ను మెయిన్‌టెయిన్ చేస్తూ ఉంటుంది. మేకప్ కోసం మళ్లీ స్పెషల్ గా మరో టీమ్. దానికి తోడు ఓ కారవాన్ కావాలివేరే లొకేషన్ లో షూటింగ్ అన్నప్పుడు ఆమెతో పాటూ తన స్టాఫ్ కు కూడా బిజినెస్ క్లాస్‌లో ఫ్లైట్ టికెట్స్ బుక్ చేయడం దగ్గర నుంచి స్టార్ హోటల్స్ ను కూడా వారి కోసం ఏర్పాటు చేయాలి. హీరోయిన్లంతా ఇంతే ఉంటారని కాదు కానీ చాలా మంది మాత్రం ఇంతే ఉంటారు. వాళ్లు ఏ ప్రదేశంలో ఉన్నా ఈ హడావుడి కచ్చితంగా కావాల్సిందే. ంమామూలుగా లేదుగా.. అయితే సాయి పల్లవి ఈ లిస్ట్ లో లేకపోవడమే కాదు. ఆమె ఎంత సింపుల్ గా ఉంటుందో తెలిస్తే అందరూ ఆశ్చర్యపోతారంటున్నాడు తండేల్ సినిమా డైరెక్టర్ చందూ మొండేటి. ఈ రోజుల్లో సాయి పల్లవి లాగా మరో హీరోయిన్ ఉండలేదని, వేరే హీరోయిన్ల లాగా తనతో పాటూ స్టాఫ్ ఎవరూ ఉండరని, ఆమె ఒక్కటే షూటింగ్‌కు వచ్చేస్తుంటుందని తెలిపాడు. అంతే కాదు షూటింగ్ లో కూడా మేకప్ కు చాలా దూరంగా ఉంటుందని, సన్ స్క్రీన్ ఒకటి రాసుకుని సీన్ చేసేస్తుందని, షూటింగ్ టైమ్ లో ఎలాంటి ఇబ్బందులెదురైనా వాటిని చాలా ఓపికతో ఎదుర్కొంటుందని వెల్లడించాడ

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**